SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

RNI APTEL / 2018/76380

జాతీయ తెలుగు దినపత్రిక

CIRCULATED AT ANDHRAPRADESH / TELANGANA AND NEW DELHI | శనివారం 16 డిసెంబర్, 2023 | సంపుటి : 5 / సంచిక : 285 / పేజీలు : 8 / వెల : రూ.2/-



వృద్ధాప్య పెన్షన్, ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు

## గుడ్ న్యూస్..


- నేడు ఏపీ క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం
- మొదటిది జనవరి నుంచి వృద్ధాప్య పెన్షన్‌ను రూ.3000లకు పెంచుతూ నిర్ణయం
- ఆరోగ్యశ్రీ వైద్య చికిత్స పరిమితిని రూ. 25 లక్షలకు పెంచుతూ కీలక నిర్ణయం
- వీటన్నింటితో పాటూ పలు సంస్థలకు ప్రభుత్వ భూమి కేటాయింపుకు మంత్రుల ఆమోదం

తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఈ రోజు ఉదయం 11 గంటలకు సీఎం జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం జరగనుంది. అన్ని శాఖలకు సంబంధించిన మంత్రులు పాల్గొంటారు. రాష్ట్రంలో అమలు చేయాల్సిన సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించి ఆమోదం తెలుపనున్నారు. అలాగే నాలుగు కీలకమైన అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. మొదటిది జనవరి నుంచి ..2వ పేజీలో

# చెక్ కోర్టుకు వెళ్లండి

పన్నూ హత్యకు కుట్ర కేసులో నిఖిల్ గుప్తాకు సుప్రీం సూచన

**నిఖిల్ కోసం అతడి కుటుంబం తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది**




- అతడి అప్పగింత కోసం అమెరికా ప్రారంభించిన చర్యలపై భారత ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి
- పిటిషన్ దాఖలు చేసిన నిఖిల్ కుటుంబం
- ఈ ఏడాది జూన్ నుంచి నిఖిల్ గుప్తాను విదేశీ జైలులో అక్రమంగా నిర్బంధం
- రాజకీయ కుట్రలకు అతడు బాధితుడయ్యాడు...అతడి ప్రాణాలకు ముప్పు పొంచి ఉంది
- ఈ కేసులో తమకు సాయం చేసేలా హోం, విదేశాంగ మంత్రిత్వ శాఖలను ఆదేశించాలి
- సుప్రీంకోర్టు స్పందిస్తూ.. "ఇది అత్యంత సున్నితమైన అంశం
- మరో దేశంలో జరిగిన అరెస్టు మా పరిధిలోకి రావు...
- ఈ కేసులో అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి విచారణ జరుపుతాం
- ఈ హత్య కోసం నిఖిల్‌కు భారత్ నుంచి ఆదేశాలు అందాయని ఆరోపించడం సరికాదు
- ఈ కేసులో నిఖిల్ గుప్తా దోషిగా తేలితే గరిష్ఠంగా 20 ఏళ్ల జైలు శిక్ష పడనుంది

ఖలిస్థానీ ఉగ్రవాది పన్నూ హత్యకు కుట్ర కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న భారత వ్యక్తి నిఖిల్ గుప్తా కోసం అతడి కుటుంబం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, ఇది తమ పరిధిలోకి రాదని, చెక్ రిపబ్లిక్ కోర్టుకు వెళ్లాలని కోర్టు సూచించింది.

**దిల్లీ:** ఖలిస్థానీ ఉగ్రవాది, నిషేధిత 'సిఖ్స్ ఫర్ జస్టిస్' నేత గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర కేసులో భారత్‌కు చెందిన నిఖిల్ గుప్తాపై అభియోగాలు దాఖలైన విషయం తెలిసిందే. ప్రస్తుతం అతడు చెక్ రిపబ్లిక్‌లో జైలులో ఉన్నాడు. దీంతో నిఖిల్ కోసం అతడి కుటుంబం తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అతడి అప్పగింత కోసం అమెరికా ప్రారంభించిన చర్యలపై భారత ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరుతూ నిఖిల్ కుటుంబం పిటిషన్ దాఖలు చేసింది. "ఈ ఏడాది జూన్ నుంచి నిఖిల్ గుప్తాను విదేశీ జైలులో అక్రమంగా నిర్బంధించారు. రాజకీయ కుట్రలకు అతడు బాధితుడయ్యాడు. అతడి ప్రాణాలకు ముప్పు పొంచి ఉంది. నిఖిల్ కేసులో మానవ హక్కుల ఉల్లంఘన కూడా జరిగింది" అని అతడి కుటుంబం పిటిషన్‌లో ఆరోపించింది. ఈ కేసులో తమకు సాయం చేసేలా హోం, విదేశాంగ మంత్రిత్వ శాఖలను ఆదేశించాలని నిఖిల్ కుటుంబం కోరింది. అయితే, దీనిపై సుప్రీంకోర్టు స్పందిస్తూ.. "ఇది అత్యంత సున్నితమైన అంశం. మరో దేశంలో జరిగిన అరెస్టు మా పరిధిలోకి రావు. అందువల్ల దీనిపై మీరు ఆ దేశ (చెక్ రిపబ్లిక్) కోర్టుకు వెళ్లండి" అని సూచించింది. దీనిపై విచారణను వచ్చే నెలకు షెడ్యూల్ చేసింది. అమెరికా గడ్డపై పన్నూ హత్యకు కుట్ర జరిగిందని, దాన్ని తాము భగ్నం చేశామని ఇటీవల అగ్రరాజ్యం వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ కుట్ర కేసులో భారత్‌కు చెందిన నిఖిల్ గుప్తా ప్రమేయం ఉందంటూ గత నెల అమెరికా అటార్నీ కార్యాలయం ఆరోపించింది. ఇందుకోసం అతడికి ఓ భారత ప్రభుత్వ అధికారి నుంచి ఆదేశాలు అందాయని యూఎస్ ఆరోపణలు చేసింది. ఈ ఆరోపణలను భారత్ తీవ్రంగా పరిగణించింది. ఈ కేసులో అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి విచారణ జరుపుతామని ప్రకటించింది. మరోవైపు, 52 ఏళ్ల నిఖిల్ గుప్తాను ఈ ఏడాది జూన్‌లో చెక్ రిపబ్లిక్ అధికారులు అరెస్టు చేశారు. ప్రస్తుతం అతడు ప్రేగ్‌లోని ఓ జైల్లో ఉన్నాడు. అతడిని తమకు అప్పగించాలని ఆ దేశంపై అమెరికా ఒత్తిడి తెస్తోంది. ఈ క్రమంలోనే దీనిపై భారత వర్గాలు ఇటీవల స్పందిస్తూ.. ఈ హత్య కోసం నిఖిల్‌కు భారత్ నుంచి ఆదేశాలు అందాయని ఆరోపించడం సరికాదని పేర్కొన్నాయి. ఈ కేసులో నిఖిల్ గుప్తా దోషిగా తేలితే గరిష్ఠంగా 20 ఏళ్ల జైలు శిక్ష పడనుంది.

# ఏప్రిల్ నెలలో ఏపీ అసెంబ్లీ ఎన్నికలు..!!



- అధికార, విపక్షాల్లో మొదలైన హడావిడి!!
- తెలంగాణలో ప్రచారపర్వం ముగిసిపోయింది..
- ఖేల్ ఖతమ్.. దుకాణ్ బంద్. మరి.. ఏపీ పరిస్థితేంటి..?
- అట్నుంచి కూడా ఎన్నికల హీట్ మొదలైపోయింది..
- పొలిటికల్ పార్టీలకు టెంపరేచర్లు పెరిగిపోతున్నాయి
- ఏపీలో సడన్‌గా ఎన్నికల వాతావరణం మారిపోయింది!
- సార్వత్రిక ఎన్నికల తోపాటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు
- ఏపీలో ఎన్నికల షెడ్యూల్ నోటిఫికేషన్ మార్చిలో వస్తాయి!
- ఏప్రిల్‌లో జరిగే పరీక్షలు.. నెల ముందుగానే జరగనున్నాయి!
- మార్చి 1 నుంచి 15 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు..
- మార్చి 18 నుంచి 30 వరకూ పదో తరగతి పరీక్షలు..
- దేశవ్యాప్తంగా ఎక్కువగా పోలింగ్ స్టేషన్లుగా
- ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలే వాడుకుంటారు

మరి ఈసారి లోక్ సభ ఎన్నికల పోలింగ్ ఎన్నో ఊహాగానాలు వెలువడుతున్నాయి. సౌత్ నుంచి తొలిదశ మొదలెడతారా లేక నార్త్ నుంచి వస్తూ మధ్య దశలలో ఏపీ ఉంచుతారా అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే అంతకు ముందు ఎన్నికలు చూసుకున్నా మొదటి రెండు దశలలోనే ఏపీలో ఎన్నికలు జరిగాయి. కాబట్టి ఈసారి కూడా అదే ఆనవాయితీ కొనసాగిస్తారని తెలుస్తోంది.

2

# ప్లాన్ 'బీ' రచించి.. ఆధారాలను తగలబెట్టి..

పార్లమెంటు అలజడిలో పాల్గొన్న వారితో సంబంధమున్న రాజస్థాన్‌కు చెందిన మహేశ్, కైలాశ్ అనే మరో ఇద్దరు అనుమానితులను దిల్లీ పోలీసు విభాగానికి చెందిన స్పెషల్ సెల్ అరెస్టు చేసింది.



'కాళేశ్వరం' అవినీతిపై గవర్నర్...

# కీలక ప్రకటన!

ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండింటిని ఇప్పటికే తమ ప్రభుత్వం ఇప్పటికే అమలు చేసింది

మిగిలిన వాటిని 100 రోజుల్లో అమలులోకి తీసుకువస్తాం

- మహాలక్ష్మి స్కీమ్‌లో మిగిలిన హామీల అమలుకు కసరత్తు ప్రారంభించాం
- కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై తమ ప్రభుత్వం విచారణ జరిపిస్తుంది
- తొమ్మిదేళ్లలో తెలంగాణ ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేశారు...
- ఆర్థిక పరిస్థితిపై వాస్తవ పరిస్థితులను ప్రజల ముందు ఉంచుతాం
- దివాళా తీసిన ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడమే మా ప్రభుత్వ లక్ష్యం
- ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగాలని ప్రజలు కోరుకుంటున్నారు
- ప్రజా దర్బార్‌లో ప్రజాసమస్యలు పరిష్కారం అవుతున్నాయి
- ఇది మా ప్రభుత్వం అనే భావన ప్రజల్లో కలుగుతోంది : గవర్నర్ తమిళిసై

2 లో





**హైదరాబాద్:** ఉభయ సభలను ఉద్దేశించి తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ శుక్రవారం ప్రసంగించారు. అంతా ఊహించినట్లుగానే ఆరు గ్యారెంటీల అమలుతో పాటు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకునే విషయంలో గవర్నర్ తన ప్రసంగంలో క్లారిటీ ఇచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండింటిని ఇప్పటికే తమ ప్రభుత్వం ఇప్పటికే అమలు చేసిందన్నారు. మిగిలిన వాటిని 100 రోజుల్లో అమలులోకి తీసుకువస్తామని చెప్పారు. మహాలక్ష్మి స్కీమ్‌లో మిగిలిన హామీల అమలుకు కసరత్తు ప్రారంభించామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై తమ ప్రభుత్వం విచారణ జరిపిస్తుందని గవర్నర్ తెలిపారు. 'తొమ్మిదేళ్లలో తెలంగాణ ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేశారు. ఆర్థిక పరిస్థితిపై వాస్తవ పరిస్థితులను ప్రజల ముందు ఉంచుతాం. దివాళా తీసిన ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడమే మా ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణలో మార్పును ప్రజలు గమనిస్తున్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజా దర్బార్‌లో ప్రజాసమస్యలు పరిష్కారం అవుతున్నాయి. ఇది మా ప్రభుత్వం అనే భావన ప్రజల్లో కలుగుతోంది' అని గవర్నర్ అన్నారు. 'యూపీఏ ప్రభుత్వమే తెలంగాణను ఏర్పాటు చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం రోజే తన లక్ష్యాలను స్పష్టంగా చెప్పారు. ఇది నిజమైన

రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ

# దుర్మరణం



**ఈ ప్రమాదంలో ఎమ్మెల్సీ అక్కడికక్కడే మృతి**

- తీవ్రంగా గాయపడిన ఆయన డ్రైవర్, గన్‌మెన్, ఆయన పీఏ
- 108 అత్యవసర వాహనంలో భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలింపు
- ఎమ్మెల్సీ మృతిపై సీఎం జగన్ దిగ్భ్రాంతి
- షేక్ సాబ్జీ మృతి పట్ల కేబినెట్ సైతం సంతాపం
- కేబినెట్ సభ్యులు 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులు

2 లో

**ఏలూరు :** రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ దుర్మరణం చెందారు. పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం చెరుకువాడ వద్ద ఆయన ప్రయాణిస్తున్న కారును.. ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. భీమవరంలో జరుగుతున్న అంగన్వాడీ కార్యకర్తల ఆందోళన కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఏలూరు నుంచి ఎమ్మెల్సీ కారులో వెళ్తున్నారు. ఈ క్రమంలో భీమవరం నుంచి ఆకివీడు వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి వీరి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎమ్మెల్సీ అక్కడికక్కడే మృతి చెందగా.. డ్రైవర్, గన్‌మెన్, ఆయన పీఏ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని 108 అత్యవసర వాహనంలో భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనాస్థలిని ఉండి ఏఎస్సై సూర్యనారాయణ, ఎంపీడీవో కొండలరావు, ఇతర అధికారులు పరిశీలించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏలూరుకు చెందిన షేక్ సాబ్జీ 1966లో జన్మించారు. షేక్ కబీర్సా, షేక్ సైదాబాబి తల్లిదండ్రులు. షేక్ సాబ్జీ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలందించారు. ఏలూరు మండలం మాదేపల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తూ.. ఐదేళ్లు సర్వీసు మిగిలి ఉండగానే రాజీనామా చేసి స్వచ్ఛంద పదవీ విరమణ పొందారు. 2019 ఫిబ్రవరిలో సీపీఎస్ రద్దు కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఏలూరు నుంచి విజయవాడ వరకు నిర్వహించిన పాదయాత్రకు నాయకత్వం వహించారు. ఆయన తండ్రి, తాత, ముత్తాత కూడా ఉపాధ్యాయ వృత్తిలోనే కొనసాగారు.

ఎమ్మెల్సీ మృతిపై సీఎం జగన్

## దిగ్భ్రాంతి..

ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంత్రి వర్గ సమావేశం జరుగుతున్న



సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
శనివారం 16 డిసెంబర్, 2023

# ఏప్రిల్ నెలలో ఏపీ అసెంబ్లీ ఎన్నికలు..!!

- ▸▸ అధికార, విపక్షాల్లో మొదలైన హడావిడి!
- ▸▸ తెలంగాణలో ప్రచారపర్వం ముగిసిపోయింది..
- ▸▸ ఖేల్ ఖతమ్.. దుకాణ్ బంద్. మరి.. ఏపీ పరిస్థితేంటి..?
- ▸▸ అట్నుంచి కూడా ఎన్నికల హీట్ మొదలైపోయింది..
- ▸▸ పొలిటికల్ పార్టీలకు టెంపరేచర్లు పెరిగిపోతున్నాయి
- ▸▸ ఏపీలో సడన్‌గా ఎన్నికల వాతావరణం మారిపోయింది
- ▸▸ సార్వత్రిక ఎన్నికల తోపాటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు
- ▸▸ ఏపీలో ఎన్నికల షెడ్యూల్ నోటిఫికేషన్ మార్చిలో వస్తాయి!
- ▸▸ ఏప్రిల్‌లో జరిగే పరీక్షలు.. నెల ముందుగానే జరగనున్నాయి
- ▸▸ మార్చి 1 నుంచి 15 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు..
- ▸▸ మార్చి 18 నుంచి 30 వరకూ పదో తరగతి పరీక్షలు..
- ▸▸ దేశవ్యాప్తంగా ఎక్కువగా పోలింగ్ స్టేషన్లుగా
- ▸▸ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలే వాడుకుంటారు

తెలంగాణలో ప్రచారపర్వం ముగిసిపోయింది. ఖేల్ ఖతమ్.. దుకాణ్ బంద్. మరి.. ఏపీ పరిస్థితేంటి..? అట్నుంచి కూడా ఎన్నికల హీట్ మొదలైపోయింది. ఎన్నికల తేదీలు ఫలానా అంటూ ఊహాగానాలు ఊపందుకోవడంతో.. పొలిటికల్ పార్టీలకు టెంపరేచర్లు పెరిగిపోతున్నాయి. ఏపీలో సడన్‌గా ఎన్నికల వాతావరణం మారిపోయింది. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు ఎపుడు అన్న పెద్ద డౌట్ ఉంది. ముందస్తు వెనకస్తు అంటూ చాలా ప్రచారం జరిగింది. విపక్షాలు రేపో మాపో ఎన్నికలు అంటూంటే అధికార వైసీపీ మాత్రం షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరుగుతాయని అంటూ వచ్చింది. ఇపుడు వైసీపీ మాటే నిజం కాబోతోంది. సార్వత్రిక ఎన్నికల తోపాటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి కలిపి ఒకేసారి ఎన్నికలు జరగనున్నట్లు తెలుస్తోంది. దాంతో ఏపీలో ఎన్నికల షెడ్యూల్ నోటిఫికేషన్ మార్చిలో వస్తాయని, ఏప్రిల్ లో ఎన్నికలు



జరుగుతాయని తెలుస్తుంది. ఈసారి ఏడెనిమిది దశలలో లోక్ సభ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది కేంద్ర ఎన్నికల సంఘం. మరి ఈసారి లోక్ సభ ఎన్నికల పోలింగ్ ఎన్నో ఊహాగానాలు వెలువడుతున్నాయి. సౌత్ నుంచి తొలిదశ మొదలెడతారా లేక నార్త్ నుంచి వస్తూ మధ్య దశలలో ఏపీ ఉంచుతారా అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే అంతకు ముందు ఎన్నికలు చూసుకున్నా మొదటి రెండు దశలలోనే ఏపీలో ఎన్నికలు జరిగాయి. కాబట్టి ఈసారి కూడా అదే ఆనవాయితీ కొనసాగిస్తారని తెలుస్తోంది. అదే గనుక జరిగితే మాత్రం ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రిల్ నెలలో మొదటి రెండు దశలలో ఎన్నికలు జరగడం ఖాయంగా కనిపిస్తుంది. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి ఈ విధంగా స్పష్టమైన సంకేతాలు ఉండబట్టే, ఏపీ ప్రభుత్వం కూడా అందుకు సన్నద్ధతను వ్యక్తం చేస్తూ, ఎన్నికల ముందు జరగాల్సిన ఇంటర్ టెంత్ పరీక్షలు ముందుకు జరిపించి మొత్తం పరీక్షల ప్రక్రియను మార్చి నెలాఖరుతో పూర్తి చేస్తోంది. ఇదే విషయాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ కూడా మీడియాకు చెప్పారు. సాధారణంగా ఏప్రిల్‌లో జరిగే పరీక్షలు.. ఈసారి నెల ముందుగానే జరగనున్నాయి. సాధారణ ఎన్నికల కారణంగా ముందుగానే నిర్వహిస్తున్నామన్నారు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ. మార్చి 1 నుంచి 15 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు.. మార్చి 18 నుంచి 30 వరకూ పదో తరగతి పరీక్షలు జరుగుతాయన్నారు. నిజానికి ఏప్రిల్ లో పదవ తరగతి పరీక్షలు జరుగుతాయి. కానీ ఈసారి వాటిని ముందుకు జరిపారు. ఇక తొమ్మిది దాకా పరీక్షలను కూడా ఏప్రిల్ ఫస్ట్ వీక్ లో నిర్వహించి ఎన్నికల ప్రక్రియకు మొత్తం సిద్ధం చేస్తారు అని అంటున్నారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా ఎక్కువగా పోలింగ్ స్టేషన్లుగా ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలే వాడుకుంటారు. కాబట్టి ఈ ముందస్తు ఏర్పాట్లు అని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

## రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్సీ
# షేక్ సాబ్జీ దుర్మరణం

**(మొదటిపేజి తరువాయి)** సమయంలో ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మ రణవార్త తెలుసుకున్న సీఎం జగన్ దిగ్భ్రాంతి చెందారు. ఈ మేరకు షేక్ సాబ్జీ మృతి పట్ల కేబినెట్ సైతం సంతాపం





తెలిపింది. కేబినెట్ సభ్యులు 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. శుక్రవారం రోడ్డు ప్రమాదంలో పీడీఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ దుర్మరణం చెందారు. ఉండి మండలం చెరుకువాడలో రెండు కార్లు ఢీకొన్న ఘటనలో సాబ్జీ మృతి చెందారు. సాబ్జీ కారు డ్రైవర్, గన్‌మెన్, పీఏకి తీవ్రగాయాలు కాగా, వారిని ఆసుపత్రికి తరలించారు. ఏలూరు నుంచి భీమవరం వెళ్తుండగా ఈ ఘటన జరిగింది.

## భార్య, ఇద్దరు పిల్లలను చంపి.. కలెక్టర్ గన్‌మెన్ ఆత్మహత్య

**చిన్నకోడూర్:** సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం రామునిపట్ల గ్రామంలో దారుణం జరిగింది. భార్య, ఇద్దరు పిల్లలను చంపి.. కలెక్టర్ గన్‌మెన్ తుపాకీతో కాల్చుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. సిద్దిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ వద్ద గన్‌మెన్ ఆకుల నరేశ్(35).. ఆన్ డ్యూటీలో ఉండగానే ఈ దారుణానికి పాల్పడ్డాడు.



ఆన్‌లైన్ బెట్టింగ్‌ల వల్ల నరేశ్ అప్పుల ఊబిలోకి కూరుకుపోయాడు. ఇదే విషయమై భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. గొడవ తారస్థాయికి చేరడంతో ఆగ్రహానికి గురైన నరేశ్.. పాఠశాలకు వెళ్లి పిల్లలను ఇంటికి తీసుకువచ్చాడు. ఆపై కుమారుడు రేవంత్(6), కుమార్తె రిషిత (5) సహా భార్య చైతన్య(30)ను తుపాకీతో కాల్చి.. తాను ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై మీడియాతో సీపీ శ్వేత మాట్లాడారు. "సర్వీస్ రివాల్వర్‌తో కుటుంబ సభ్యులను నరేశ్ కాల్చి చంపాడు. నరేశ్‌కు అప్పులు ఉన్నట్లు ప్రాథమికంగా తెలిసింది. నరేశ్ ఆన్ డ్యూటీలో ఉండగానే ఈ ఘటన జరిగింది. నరేశ్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నాం. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాం" అని ఆమె వెల్లడించారు.

## 'కాళేశ్వరం' అవినీతిపై...
# గవర్నర్ కీలక ప్రకటన

**(మొదటిపేజి తరువాయి)**

ప్రజా పాలన. నిరుద్యోగుల కలను మా ప్రభుత్వం నెరవేరుస్తుంది. అమరుల ఆశయాలు, ప్రజల ఆకాంక్షల మేరకే పాలన సాగిస్తాం. తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు'అని గవర్నర్ అన్నారు. 'లక్ష్యాలను సాధించేందుకు స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. డ్రగ్స్ పై మా ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుంది. మహాలక్ష్మి స్కీమ్‌లోని మిగిలిన పథకాలను త్వరలో అమలు చేస్తాం. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం. పాలకులు సేవకులే తప్ప పెత్తందారులు కాదు. 10 ఏళ్ల నిర్బంధపు పాలన నుంచి విముక్తి కావాలని ప్రజలు కోరుకున్నారు. మా పాలన పౌరహక్కులు, ప్రజాపాలనకు నాంది పలికింది. వైద్య ఖర్చులు పెరగడంతో ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచాం. త్వరలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేస్తాం' అని గవర్నర్ తెలిపారు.

## వృద్ధాప్య పెన్షన్, ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు
# గుడ్ న్యూస్..

**(మొదటిపేజి తరువాయి)** వృద్ధాప్య పెన్షన్‌ను రూ.3000లకు పెంచుతూ నిర్ణయం తీసుకోనున్నారు. అలాగే ఇటీవల సంభవించిన మిచౌంగ్ తుఫాన్ పంట నష్టంతోపాటూ వాటి పరిహారానికి సంబంధించిన అంశంపై మంత్రుల అభిప్రాయాలను సేకరించనున్నారు. అలాగే



ఆరోగ్యశ్రీ వైద్య చికిత్స పరిమితిని రూ. 25 లక్షలకు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకోనున్నారు. వీటన్నింటితో పాటూ పలు సంస్థలకు ప్రభుత్వ భూమిని కేటాయించే విషయంలో మంత్రుల ఆమోదం తెలుపనున్నారు. వైఎస్‌ఆర్సీపీ ప్రభుత్వం వృద్ధులకు రూ. 3000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి దీని అమలును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిం ది. అందులో భాగంగానే ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి ప్రతి ఏడాది రూ. 250 పెంచుకూంటూ పోతామని చెప్పింది. అందులో భాగంగానే 2024 జనవరి 1 నుంచి అవ్వాతాతలతో పాటు వితంతు, ఒంటరి మహిళ, వివిధ రకాల చేతి వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనుంది. వీరికి ప్రతినెలా ఇచ్చే పింఛను మొత్తాన్ని రూ.2,750 నుంచి రూ.3,000కు పెంచుతూ కేబినేట్ ఆమోదముద్ర వేయనుంది. అలాగే ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యం అందుతున్న వారికి మరింత లబ్ధి చేకూరేలా గతంలో ఉన్న పరిమితిని పెంచాలని నిర్ణయించింది. ప్రతి పేదోడు అనారోగ్యంతో ప్రాణాలు పోగొట్టుకోకూడదనే లక్ష్యంతో రూ.25లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకోనుంది. దీంతో పాటూ మిచౌంగ్ తుఫాన్ బాధితులను ఆదుకోవడం, రైతుల పంట నష్టంపై అంచానా వేసి వారికి తగు ఆర్థిక సాయాన్ని అందించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది.

# ప్లాన్ 'బీ' రచించి.. ఆధారాలను తగలబెట్టి..

పార్లమెంటులో అలజడికి సంబంధించి ఇప్పటికే ఐదుగురు అరెస్టు కాగా.. కీలక నిందితుడిగా భావిస్తోన్న లలిత్ ఝా కూడా గురువారం రాత్రి పోలీసుల ముందు లొంగిపోయాడు. ఇదే సమయంలో వీరితో సంబంధమున్న రాజస్థాన్‌కు చెందిన మహేశ్, కైలాశ్ అనే మరో ఇద్దరు అనుమానితులను దిల్లీ పోలీసు విభాగానికి చెందిన స్పెషల్ సెల్ అరెస్టు చేసింది. లలిత్ ఝాతోపాటు ఈ ఇద్దర్నీ వేర్వేరుగా విచారించిన పోలీసులకు ఓ ఆసక్తికరమైన విషయం తెలిసింది. పార్లమెంటులో అలజడి సృష్టించేందుకు తమ పన్నిన అసలు ప్లాన్ విఫలమైతే.. ప్రత్యామ్నాయ ప్రణాళికను కూడా సిద్ధం చేసుకున్నట్లు వెల్లడైంది. అంతేకాకుండా ఆధారాలను నాశనం చేసేందుకు నలుగురు నిందితుల మొబైల్ ఫోన్లను లలిత్ ఝా దహనం చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

**'ప్లాన్-బి' కూడా..** ఒరిజినల్ ప్లాన్ ప్రకారం.. నీలం, అమోల్‌లు పార్లమెంటుకు చేరుకొని నిరసన తెలియజేయాలి. ఒక వేళ ఇది సాధ్యం కాని పక్షంలో..ప్లాన్-బి ప్రకారం మహేశ్, కైలాశ్‌లు మరో మార్గంలో అక్కడికి చేరుకొని మీడియా కెమెరాల ముందు రంగు పొగ గొట్టాలను తెరిచి ఆందోళన చేయాలని భావించారట. అయితే, గుర్‌గ్రాంలో వీరంతా తలదాచుకున్న విక్కీ ఇంటికి చివరి నిమిషంలో మహేశ్, కైలాశ్‌లు చేరుకోలేదు. దీంతో నీలమ్, అమోల్ శిందేలే ఆ ప్లాన్‌ను అమలు చేయాలని తేల్చిచెప్పేశారు. పార్లమెంటులో అలజడికి సంబంధించి ఇప్పటి వరకు ఐదుగురు అరెస్టయ్యారు. వీరితో సంబంధమున్న మహేశ్, కైలాశ్ అనే రాజస్థాన్‌కు చెందిన మరో ఇద్దర్ని పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. వీరంతా సోషల్ మీడియాలో ఏర్పాటు చేసుకున్న 'జస్టిస్ ఫర్ ఆజాద్ భగత్‌సింగ్' గ్రూపునకు చెందిన వారు. కాగా, వీరి నుంచి పోలీసులు కీలక విషయాలు



రాబడుతున్నారు. పార్లమెంటులో అలజడి సృష్టించే బృందంతో మహేశ్ కలిసి వెళ్లాల్సి ఉంది. కానీ, కొన్ని కారణాలతో అతడి కుటుంబీకులు అడ్డుకోవడంతో గుర్‌గ్రాం వెళ్లలేకపోయినట్లు తెలిసింది. దాంతో నీలమ్, అమోలు అక్కడ ఆందోళన చేపట్టారు.

**ఆధారాలను దహనం చేసి..** ఈ కుట్రకు మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న లలిత్ ఝా గురువారం రాత్రి దిల్లీ పోలీసుల ఎదుట లొంగిపోయాడు. అనంతరం విచారణలో ఈ ఘటనకు సంబంధించిన కీలక వివరాలు వెల్లడించినట్లు సమాచారం. ఈ దాడి జరిపేందుకు కొన్ని నెలల నుంచే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పాడట. పార్లమెంటులోకి ప్రవేశించాలంటే ఎంట్రీ పాస్ తప్పనిసరి అని.. దీనికోసం అనేక ప్రయత్నాలు చేశాడని తెలిసింది. వివిధ ప్రాంతాల్లో బూట్లను ప్రత్యేకంగా తయారు చేయించడం, క్యానిస్టర్ల కొనుగోలుపై పోలీసులు విచారిస్తున్నారు. ఈ క్రమంలో నిందితులను విడివిడిగా విచారించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు.. పార్లమెంటు బయట ఘటన జరుగుతోన్న సమయంలో ఆ దృశ్యాలను లలిత్ ఝా మొబైల్‌లో చిత్రీకరించాడు. లోపలికి వెళ్లిన ఇద్దరితోపాటు బయట ఆందోళన చేసిన ఇద్దరి.. (మొత్తం నలుగురు నిందితుల) మొబైల్ ఫోన్లు లలిత్ వద్దే ఉన్నాయి. అనంతరం దిల్లీ నుంచి రాజస్థాన్ పారిపోయాడు. అక్కడి నాగౌర్‌కు చెందిన మహేశ్ సాయంతో వాటిని కాల్చివేసినట్లు పోలీసులు గుర్తించారు. ఆధారాలను నాశనం చేసేందుకే ఇలా చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అనంతరం ఓ హోటల్‌లో ఉంటూ తాజా పరిణామాలను గమనించిన లలిత్ ఝా.. గురువారం రాత్రి దిల్లీకి వచ్చి పోలీసులకు లొంగిపోయాడు.

# బుల్ జోరు.. సూచీల సరికొత్త రికార్డు

**దేశీయ స్టాక్ మార్కెట్లు సరికొత్త రికార్డులను నెలకొల్పాయి. సెన్సెక్స్ 970 పాయింట్లు, నిఫ్టీ 274 పాయింట్ల మేర లాభపడ్డాయి.**

**ముంబయి:** దలాల్ స్ట్రీట్‌లో బుల్ పరుగు కొనసాగింది. అంతర్జాతీయ మార్కెట్ సానుకూల సంకేతాలు, ఫెడ్ ఇచ్చిన బూస్ట్‌తో వరుసగా రెండోరోజూ దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో పరుగులు పెట్టాయి. ముఖ్యంగా ఐటీ, బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్ల అండతో సూచీలు రికార్డులను తిరగరాస్తూ సరికొత్త జీవనకాల గరిష్ఠాలను నమోదు చేశాయి. సెన్సెక్స్ 970 పాయింట్ల మేర లాభపడగా..



నిఫ్టీ 21,400 స్థాయి ఎగువన ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలతో ఉదయం 70,804.13 పాయింట్ల వద్ద సెన్సెక్స్ లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా ఆ జోరు కొసాగింది. ఓ దశలో వెయ్యికి పైగా పాయింట్ల లాభంతో 71,605 పాయింట్ల వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 969.55 పాయింట్లు లాభపడి 71,483.75 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 273.95 పాయింట్ల లాభంతో 21,456.65 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.01గా ఉంది. సెన్సెక్స్ 30లో నెస్లే ఇండియా, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ సుజుకీ, ఐటీసీ, కోటక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ షేర్లు మినహా అన్ని షేర్లూ రాణించాయి. హెచ్‌సీఎల్ టెక్, టీసీఎస్, ఇన్ఫీ 5 శాతం మేర లాభపడ్డాయి. ఎస్‌బీఐ, టాటా స్టీల్, ఎన్టీపీసీ షేర్లు సైతం రాణించాయి. ఐటీ, మెటల్, పీఎస్‌యూ బ్యాంక్ షేర్లు రాణించగా.. ఆటో, ఎఫ్ఎంసీజీ, మీడియా, రియల్టీ షేర్లు డీలాపడ్డాయి. ఆసియా మార్కెట్లలో ఒకటీ రెండు మినహా దాదాపు అన్ని మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. యూరోపియన్ మార్కెట్లు సైతం లాభాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ధర 77.12 డాలర్లుగా ఉండగా.. బంగారం ఔన్సు ధర 2,043.88 డాలర్లుగా ఉంది.

## జగన్ అక్రమాస్తుల కేసులపై హరిరామ జోగయ్య పిల్..
# విచారణ 3నెలలు వాయిదా

**హైదరాబాద్:** ఏపీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. జగన్ అక్రమాస్తుల కేసులకు సంబంధించి మాజీ ఎంపీ హరిరామ జోగయ్య దాఖలు చేసిన పిల్‌పై విచారణ జరిగింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోపు జగన్ కేసులపై విచారణ పూర్తి చేయాలని పిటిషనర్ కోరారు. ఇప్పటికే 20 కేసుల్లో డిశ్చార్జ్ పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సంబంధించి జగన్,




సీబీఐకి ఇప్పటికే కోర్టు నోటీసులు జారీ చేసింది. అయితే, ప్రతివాదులకు ఇప్పటికీ నోటీసులు అందలేదు. నవంబరు 8న విచారణ సందర్భంగా జగన్, సీబీఐకి నోటీసులు ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. ఇప్పటి వరకు నోటీసులు జారీ కాకపోవడంతో మరోసారి నోటీసులు ఇవ్వాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ప్రజా ప్రతినిధుల కేసులను త్వరగా విచారించాలని సుప్రీంకోర్టు ఆదేశాలున్న నేపథ్యంలో సుమోటో పిల్‌గా ప్రజా ప్రతినిధుల కేసులను హైకోర్టు విచారిస్తోంది. సుమోటో పిల్‌తో కలిపి జగన్ కేసుల పిటిషన్‌ను జత చేయాలని రిజిస్ట్రీని ధర్మాసనం ఆదేశించింది. పిటిషన్లపై తదుపరి విచారణను హైకోర్టు 3 నెలలకు వాయిదా వేసింది.

# లోక్‌సభ ఎన్నికల్లో పొత్తులుండవు..
## ఒంటరిగానే బరిలోకి: కిషన్ రెడ్డి

**లోక్‌సభ ఎన్నికలకు సిద్ధం కావాలని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి.. పార్టీ శ్రేణులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.**

**హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికలకు సిద్ధం కావాలని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి.. పార్టీ శ్రేణులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. డిసెంబర్ చివరి వారంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలంగాణకు రానున్నారని చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, ఇంఛార్జిలు, లోక్ సభ నియోజకవర్గాల ఇంఛార్జి లతో కిషన్ రెడ్డి సమావేశం అ య్యారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి తరుణ్ చుగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వికసిత భారత్,




విశ్వకర్మ పథకాలపై సమావేశంలో చర్చించారు. పార్లమెంట్ ఎన్నికలకు సమాయత్తం, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై నేతలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. "సార్వత్రిక ఎన్నికల్లో పొత్తులు ఉండవు. తెలంగాణలో ఒంటరిగానే భాజపా పోటీ చేస్తుంది. తెలంగాణలో కాంగ్రెస్, భారాసతో సమాన పోరాటాలుంటాయి. అత్యధిక స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలి. తెలంగాణలో రాజకీయంగా భాజపాకి మంచి అవకాశముంది. సర్వే సంస్థలకు సైతం అందని విధంగా ఫలితాలుంటాయి. శనివారం నుంచి తెలంగాణలో వికసిత్ భారత్ కార్యక్రంపై ప్రచారం మొదలు పెట్టాలి. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలి. కొత్తగా ఎన్నికైన 8 మంది ఎమ్మెల్యేలు రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాల్లో పర్యటిస్తారు. కేంద్రంలో మూడోసారి నరేంద్రమోదీ ప్రభుత్వం ఏర్పడబోతోంది" అని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## చంద్రబాబు సమక్షంలో తెదేపాలో చేరిన
# వైకాపా ఎమ్మెల్యేలు

**ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ అధినేత చంద్రబాబు సమక్షంలో ఇద్దరు వైకాపా ఎమ్మెల్యేలు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు.**

**మంగళగిరి:** వైకాపా ఎమ్మెల్యేలు ఉండవల్లి శ్రీదేవి (తాడికొండ), మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి (ఉదయగిరి) తెదేపాలో చేరారు. శుక్రవారం మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ అధినేత చంద్రబాబు సమక్షంలో తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే, చేనేత సంఘం నాయకుడు బూదాటి రాధాకృష్ణయ్య కూడా చంద్రబాబు సమక్షంలో తెదేపాలో చేరారు.



ఈ సందర్భంగా రామచంద్రాపురం, తంబళ్లపల్లి, ఉదయగిరి, తాడికొండ, మంత్రాలయం, కోవూరు నియోజకవర్గాల నుంచి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావడంతో ఎన్టీఆర్ భవన్‌లో సందడి నెలకొంది. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, పార్టీ నేతలు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తెనాలి శ్రావణ్ కుమార్, బూరగడ్డ వేదవ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
సీమకిరణం
RNI APTEL / 2018/76380
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక



### అంగన్వాడి టీచర్లు,ఆయాలు చేస్తున్న నిరసన దీక్షకు సంఘీభావం

## తెలియజేసిన చిలకం మధుసూదన్ రెడ్డి

**ధర్మవరం డిసెంబర్ 15 సీమకిరణం :** పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి టీచర్స్ నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జనసేన పార్టీ



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి శుక్రవారం నాడు అంగన్వాడి టీచర్లకు నిరసన దీక్షకు సంఘీభావం తెలిపారు. చిలకం మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు అంగన్వాడి టీచర్లుకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా తప్పుడు వాగ్దానాలతో మోసం చేశారని వారికి కనీస వేతనం రూ.26వేల ప్రకటించాలి, అలాగే గతంలో పక్క రాష్ట్రం కంటే రూ.1000 అదనంగా ఇస్తానని అబద్ధపు మాయ మాటలు చెప్పి మోసం చేసి గద్దె ఎక్కిన ఈ ప్రభుత్వం వీటిని అమలు చేయకపోవడం అన్యాయమని అన్నారు. అలాగే గ్రాట్యుటీ కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేసి అంగన్వాడీ టీచర్లకు మరియు ఆయలకి జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని జనసేన,తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఈ ప్రధాన సమస్యలన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అమలు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరవధిక సమ్మె దిశగా ఆశాలు

**కాకినాడ రూరల్ డిసెంబర్ 15 సీమకిరణం** కాకినాడ కలక్టరేట్ ఆశాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 36 గంటల ధర్నా రెండో రోజు శిబిరాన్ని ఆశా వర్కర్స్






యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షు రాలు జీ.బేబిరాణి ప్రారంభించి మాట్లాడుతూమహిళా సాధికారత పేరుతో జగన్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం మినహా మహిళలకు చేసిందేమీ లేదని విమర్శించారు. కరోనా సమయంలో ఆశా కార్య కర్తలచేత గొడ్డు చాకిరీ చేయించుకుని వేతనాలు పెంచమనేసరికి జగన్ ప్రభుత్వం మోహం చాటేస్తుందని ఆరోపించారు. సమస్యలు పరిష్కరిం చకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జనసేన రూరల్ నాయకులు పంతం నానాజీ, కాకినాడ అర్బన్ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆశాల శిబిరంలో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ విధానాల వలన అన్ని వర్గాల ప్రజలు అన్ని సామాజిక తరగతుల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం మారగానే ఆశాల సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. శ్రామిక మహిళల పట్ల జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తప్పుపట్టారు. ఆందోళన శిబిరానికి వైద్య ఆరోగ్యశాఖ డిఎంహెచ్ఓ శ్రీనివాస నాయకర్ విచ్చేసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్వీకరించారు. జిల్లాలో పరిష్కారం అయ్యే సమస్యలన్నిటిని పరిష్కారం చేస్తానని మిగిలిన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికై నా వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈరోజు శిబిరానికి సీపీఎం పార్టీ జిల్లా కన్వీనర్ మోర్తా రాజశేఖర్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ నరాల శివ, కృష్ణమోహన్, మేడిశెట్టి మోహన్, ఎన్జీవో బొజ్జా ఐశ్వర్య, ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి, సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ, ఐద్వా జిల్లా నాయకురాలు జ్యోతి, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుబండి చంద్రవతి, దళిత ఉద్యమ నాయకులు ఐయితాబత్తుల రామేశ్వరరావు మద్దతుగా మాట్లాడారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**కడప కల్చరల్ డిసెంబర్ 15సీమకిరణం** నగరంలోని రాజారెడ్డి వీధి, సియోన్ పురం లోఉన్న ఐఎంపీసి చర్చి లో గురువారం షాలోమ్ మిషన్, షాలోమ్ ప్రేయర్ హాల్




నిర్వాహకులు బ్రదర్ పి స్వామి దాసు, బ్రదర్ డి వి ప్రసాద్ రావు ఆద్వర్యంలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి ఇందులో ముఖ్య ప్రసంగీలుకు గా తమిళ నాడు ఊటీకి చెందిన బ్రదర్ టి టోనీ దేవ సుందరం ప్రాల్గన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాది దేవుడైన ఏసుక్రీస్తు ప్రపంచంలోని అనాధలు, అభాగ్యులు,అనాదల రక్షణ కోసం, వారి జీవితాల్లో వెలుగులు నింపడా నికి ఈ లోకానికి వచ్చాడని చెప్పారు ప్రతి ఒక్కరూ ప్రేమ,దయ , కనికరం కలిగి జీవించాలని సూచించారు అనంతరం సంఘం ప్రతినిధులు పి స్వామి దాసు,వర ప్రసాదులు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఉచిత బైబిల్, కరపత్రాలు పంపిణీ, బైబిలు బుక్స్ ఎగ్జిబిషన్, వయోజన విద్య , స్వయం ఉపాధి శిక్షణ ఇవ్వడం జరుగుతోందని చెప్పారు. స్వేఛ్చా జీవులైన యాచకులకు వీడియో క్లిప్పింగ్ ల ద్వారా వాక్య పరిచర్య అందిస్తున్నామని చెప్పారు మెడికల్ క్యాంపులు నిర్వహించి గ్రామాల్లో సువార్తను అందిస్తున్నామని చెప్పారు అందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం లో పలువురు పాస్టర్లు, విశ్వాసులు ప్రజలు పాల్గొన్నారు.

## కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

**చిలమత్తూరుడిసెంబర్ 15సీమకిరణం :** కనీస వేతనచట్టం ప్రకారం తమకు 26 వేలు వేతనం ఇవ్వాలని అంగన్వాడి కార్యకర్తకు కథం తొక్కారు.4 వ రోజు సమ్మెలో బాగంగా



నల్ల చీరలు ధరించి మండలంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఆవరణంలో మానవహారం ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని తాము ఆందోళన చేస్తుంటే దానిని పరిష్కరించకుండ, వలంటీర్లను, వీవోఏలను ఉపయోగించుకొని అంగన్వాడీలను నడపాలని అనుకోవడం తాళాలు బద్దలు కొట్టి దౌర్జన్యం గా సెంటర్ లు ఓపెన్ చేయడం హింసను ప్రేరేపించడమే అన్నారు. సెంటర్ ఓపెన్ చేయగలరేమో గాని నడపాలంటే వారి వల్ల కాదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు ప్రవీణ్ కుమార్,వెంకటేష్,లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

### పొట్టి శ్రీరాములుకి విగ్రహానికి నివాళులర్పించిన

# మాజీ ఎమ్మెల్యే వర్గీయులు

**ధర్మవరం డిసెంబర్15 సీమకిరణం :** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణం కాలేజ్ సర్కిల్ నందు శుక్రవారం నాడు పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ వర్గీయులు పూలమాలవేసిన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు డిష్ రాజు మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కోసం ఆవరణ నివాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు. ఆంధ్రులకు ప్రాత: భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు. అరవింద్ రెడ్డి మాట్లాడుతూ.. మద్రాసు మైలాపూరు, రాయపేట హైరోడ్డులో శ్రీరాములు అమర



జీవియైన 126 నంబరు ఇంటిని ఆయన స్మృతి చిహ్నంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాపాడుతున్నది. ఈ మహనీయుని జ్ఞాపకార్థం రాష్ట్రప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం స్థాపించింది. అమరజీవి పొట్టి శ్రీరాములు గారి గౌరవార్థం తపాల శాఖ వారు 2000 మార్చి16 తేదీన ఒక ప్రత్యేక తపాల బిళ్ళను విడుదల చేసారు. నెల్లూరు జిల్లా పేరును 2008 లో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మార్చారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిష్ రాజు, గొట్లురు చంద్ర, సరితాళ దస్తగిరి, తుంపర్తి పరమేష్, అరవింద రెడ్డి, నబి రసూల్, దుస్తా కృష్ణ, అంబటి బద్రి, రాజా రెడ్డి, రేపాకుల రాజు, బాబయ్య, గణేష్, సాయినాథ్, నాగరాజు, జగదీష్, వెంకటేష్, పోతులయ్య, గ్రంథమనేని నారాయణస్వామి, తేజ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రులు మత ప్రచారానికి

## అడ్డాలుగా చేస్తున్నారు

**బిజెపి కన్వీనర్ శివరామకృష్ణంరాజు**

**ప్రభుత్వ హాస్పిటల్లో లౌడ్ స్పీకర్లతో మత ప్రచారమా... సిగ్గు.. సిగ్గు!**

**అనపర్తి డిసెంబర్15 సీమకిరణం:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీ ద్వారంపూడి బుల్లెయ్య ప్రభుత్వ ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం లో




క్రిస్మస్ పేరిట లౌడ్ స్పీకర్లు, టెంట్లు, భారీ స్థాయిలో కుర్చీలు తో మత ప్రచారం జరుగుతుందని స్థానిక సమాచారం మేరకు అనపర్తి బిజెపి నాయకులు వెళ్లి హాస్పటల్ సిబ్బందిని సంప్రదిం చగా హాస్పటల్ పై భాగంలో జరుపుకోవడానికి అనుమతి ఇచ్చామని సిబ్బంది అనడం అవివేకం. దీనిపై వెంటనే స్థానిక బిజెపి నాయకులతో కలిసి నియోజకవర్గ కన్వీనర్ శివరామకృష్ణంరాజు ఆధ్వర్యంలో ఆసుపత్రి ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలలో వాహనాల శబ్దాలు ముగించడం కూడా నిషిద్ధం అయితే, ఆసుపత్రిలో పేద రోగులు చికిత్స తీసుకుంటూ ఉండగా లౌడ్ స్పీకర్లతో మత ప్రచారానికి అనుమతించడం సిగ్గుచేటని దీనిపై వెంటనే స్పందించి హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ తో మాట్లాడటం జరిగింది అని, దీనిపై భారతీయ జనతా పార్టీ తీవ్ర స్థాయిలో ప్రజలతో మమేకమై ఉద్యమిస్తుందని ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తుందని అన్నారు. వెంటనే ఈ సంఘటనకు సంబంధించి బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే వృత్తి రీత్యా వైద్యులు అయి వుండి ఇలా ఆసుపత్రిలో లౌడ్ స్పీకర్లు తో బాజాలు మోగించడం దేనికి నిదర్శనం అని ఆయన ప్రశ్నించారు. ఈ రోజు అనపర్తిలో జరిగిన సంఘటనను సమాజం తల వంచుకునే ఘటన అని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా ఐక్య సమీ క్రిస్మస్ వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 15 సీమకిరణం** ప్రపంచంలోనే క్రైస్తవులు అందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే క్రిస్మస్ పండుగ సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో గల



ప్రకాశం స్టేడియంలో గురువారం ఐక్య సెమీ క్రిస్మస్ వేడుక క్రైస్తవులందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. గత పది సంవత్సరాల నుంచి సింగరేణిలో ఉన్న క్రైస్తవులు స్థానిక పాస్టర్ల సహకారంతోటి ఎంతో ఘనంగా ఐక్య క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తూ వస్తున్నారు .కొత్తగూడెం పట్టణంలో గల క్రైస్తవ సంఘాలు చర్చలు అందరూ ఐక్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి కొత్తగూడెం పట్టణంలో గల సీయోను ప్రార్థన మందిరం పాస్టర్ జై విజయ్ కుమార్ అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని ముందుకు నడిపించగా సీయోను కోయర్ మధురమైన గీతాలు ఆలపించారు. పలు చర్చలకు సంబంధించిన సండే స్కూల్ పిల్లలు ప్రదర్శించిన స్కిట్స్, డాన్సులు, చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సెమీ క్రిస్మస్ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన హోసన్నా మినిస్ట్రీస్ అధినేత, తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచ వర్తమాననికులు జాన్ వెస్లీ మాట్లాడుతూ క్రిస్మస్ అంటే ప్రచార పండుగ అని, పరివర్తన పండుగ అని, త్యాగని నేర్పే పండుగ అని, విధేయత పండుగ అని, కానుకలు పంచే పండుగ అని, అలంకరించుకునే పండుగ అని,ఏసుక్రీస్తు జననం గురించి, యేసు పుట్టుక గురించి, యేసుక్రీస్తు సుగుణాల గురించి వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తిరువూరు కు చెందిన పాస్టర్ రవీందర్, డానీ, పాస్టర్ అశోక్, రేవ్.ఫాదర్ అమృత ఓసిడి, రెవ్. ఫాదర్ ధనరాజ్, పాస్టర్ జర్మియా, యునైటెడ్ క్రిస్టిన్ ఫెలోషిప్ సభ్యులు, క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బుడగ జంగాల సమస్యలు పరిష్కరిస్తాం

**: ఎన్.ఎమ్.డి ఫరూక్**

**నంద్యాల డిసెంబర్ 15సీమకిరణం :** బెడ బుడగ జంగల నాయకులు మోతి జంమ్మడక తాటికొండ బుగ్గ రాముదు ఆధ్వర్యంలో బుడగ జంగం కులస్తులు తెలుగుదేశం పార్టీ నంద్యాల ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ ను కలిసి తమ సమస్యలు విన్నవించడం జరిగిందిఈ






సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకముందు నుండే సంచార జాతులైన బేడ బుడగ జంగాలు కూడు,గూడు, గుడ్డ కోసం కళను నమ్ముకుని దేశ వ్యాప్తంగా తిరిగి బుర్రకథలు చెప్పే రోజులు ఇప్పటికీ గుర్తున్నాయని అన్నారు. జగన్ పాదయాత్ర సాక్షిగా బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేసురుస్తామని మాట ఇచ్చి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారని వారికి ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని విమర్శించారు.అన్ని రంగాల్లో వెనుకబడిన బుడగ జంగాలకు ఎస్సీలకు ఇచ్చినట్టే అనేక సంక్షేమ పథకాలు వివాహ కానుక నలభై వేల రూపాయలు విదేశాల్లో విద్యా అభ్యసించడాని పది లక్షల రూపాయలు అందించిన ఘనత నారా చంద్రబాబుదని గుర్తు చేశారుబుడగ జంగాలకు ఉరితాడుగా మారిన 2008నాటి జిఓ 144ను రద్దుచేసి, దాని స్థానంలో కొత్త జిఓ ఇచ్చి ఎస్సీ సర్టిఫికెట్లు ఇచ్చేలా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామనితెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రల్లో మాదిరిగానే బుడగ జంగం కులస్తులకు ఎస్సీజాబితాలో చేర్చేందుకు జెసి శర్మ కమిషన్ ఇచ్చిన నివేదికపై కాలయాపన చేయకుండా దానిని ఆమోదించి, కేంద్రానికి పంపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారా.

### బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అధిక రిజిస్ట్రేషన్లు చేసిన

## ఐటీడీపీ హనుమంతుకు సన్మానం

**హొళగుంద డిసెంబర్ 15 సీమకిరణం:** బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాన్ని ప్రజలలో ప్రచారం చేస్తూ అధిక శాతం మందితో రిజిస్ట్రేషన్ లో చేయించిన హొళగుంద






మండలానికి చెందిన ఐటీడీపీ హనుమంతుకు పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కోట్ల సుజాతమ్మ శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆలూరు పట్టణంలో ఏర్పాటుచేసిన పార్టీ విస్తృతస్థాయి సమావే శంలో ఆమె ప్రజలలోకి వెళ్లి చంద్రబాబు పథకా లపై ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారి రిజిస్ట్రేషన్లు చేసిన వారికి ఆమె సన్మానించారు ఇదే నేపథ్యంలో మండల కేంద్రానికి చెందిన ఇద్దరు బూత్ ఇన్చార్జిలైన ఐ టి డి పి హనుమంతు మరియు బుడగ జంగాల రామాంజినిలను వారు చేసిన సేవలకు గాను ఆమె వారిని సత్కరించటం జరిగిందన్నారు అలాగే ప్రస్తుతం ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రజలలో మరిన్ని మంచి కార్యక్రమాలను అలాగే చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి అయ్యేలా కార్యకర్తలు శ్రమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శేషగిరి, మండలంలోని ఇతర తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపి పార్టీ ఆశా వర్కర్లకు అన్ని విధాలుగా అండగ ఉంటుంది

### తక్షణమే అంగన్ వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి కోట్ల సుజాతమ్మ

**ఆలూరు డిసెంబర్ 15 సీమకిరణం :** మండల కేంద్రంలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నాలుగవ రోజు రిలే నిరాహార దీక్ష కు ఆలూరు తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కోట్ల సుజాతమ్మ సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్స్ తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుంటే వైఎస్ఆర్సిపి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో తమ బాధ్యతలు విస్మరించి అంగన్వాడీ వర్కర్లు నిర్వహిస్తున్నటు వంటి తమ విధులను సచివాలయ ఉద్యోగస్తులకు అప్పగిస్తానని చెప్పడం చాలా శోచనీయమని అన్నారు. న్యాయమైన కనీస వేతనాలు అడగడం తప్పు కాదని పక్క రాష్ట్రాల్లో జీతాలు ఎక్కువగా ఉండి ఆంధ్రప్రదేశ్ లో తక్కువ ఉండడం వల్ల వారు



రూ.26,000 జీతం పెంచమని అడగడం , పదవి విరమణ సందర్భంగా వాళ్లకు రావాల్సిన టువంటి రెమ్యూనరేషన్ ఎక్కువ అడగడం తప్పేముందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని అమలు చేయాలని, అద్దెలకు నిర్వహిస్తున్నటువంటి కేంద్రాలకు నెలనెల కిరాయి వేయమని అడగడం, నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అడగడం, అలాగే 62 సంవత్సరాలు పదవి విరమణ అడగడం త పేముందని అలా అడగడంనేరమ అని అన్నారు. అంగన్వాడి వర్కర్స్ న్యాయమైన కోరికలు తీరేవరకు వారికి మద్దతుగా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కురుకుంద రఘురామి రెడ్డి, సి పి యం నాయకులు కె పి నారాయణ స్వామి, తెలుగు యువత నాయకులు అట్టెకల్లు సురేంద్ర, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
RNI APTEL / 2018/76380



గోవింద నామస్మరణలతో మారు మ్రోగిన కోరుకొండ గిరి ప్రాంతం....

# భారీగా పాల్గొన్న భక్తులు

కన్నుల పండుగా కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి గిరి ప్రదక్షణ కార్యక్రమం

**తూర్పుగోదావరి/కోరుకొండ డిసెంబర్ 15 సీమకిరణం:** కన్నుల పండువగా కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి గిరి ప్రదక్షణ కోరుకొండ కొండచుట్టు గిరి ప్రదక్షిణ







మార్గాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా.. కోరుకొండ ఆలయ అభివృద్ధికి అని చర్యలు తీసుకుంటున్నారు. రాజగోపురం నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. కోరుకొండ శ్రీ రంగనాథ ఆలయ పునః నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే గిరిప్రదేశ్ అంటే ఏంటి దానివల్ల కలిగే పుణ్యాలు ఏమిటి అని పత్రిక సమావేశంలో తెలియజేశారు. కోరుకొండ లో మరో ప్రత్యేకత గిరి ప్రదక్షిణ. అరుణాచలం, సింహాచలం క్షేత్రాల్లో మాదిరిగానే కోరుకొండ లోనూ గిరి ప్రదక్షిణ సంప్రదాయం ఉంది. గ్రహచార బాధలు, అనారోగ్యం, దుష్ట గ్రహాల బాధలు ఉన్న భక్తులు నరసింహస్వామి కొలువై ఉన్న కొండ చుట్టూ ప్రదక్షిణ చేస్తుంటారు. స్వామివారి జన్మతార అయిన స్వాతి నక్షత్రం రోజు, పౌర్ణమి, ఏకాదశి తిథుల్లో గిరి ప్రదక్షిణ చేస్తారు. యాదాద్రిని విష్ణు స్వరూపంగా భావిస్తారు. పంచనారసింహ స్వరూపాలలో ఉగ్రరూపం యాద పర్వతంలో సింహాకృతిలో ఉంటుంది. పవిత్రమైన ఈ గిరికి ప్రదక్షిణ చేస్తే భూదేవికి ప్రదక్షిణ చేసిన పుణ్యఫలం వస్తుందని స్కంద పురాణం చెబుతుంది. కొండ చుట్టూ ఉన్న వృక్షాల్లో ఔషధ గుణాలు ఉన్నాయని నమ్ముతారు. త్రేతాయుగంలో ఆంజనేయుడు సంజీవ పర్వతాన్ని లంకకు తీసుకుపోతున్న సమయంలో, ఆ సంజీవరాయుడి ఛాయ కొండపై పడిందని, దీంతో ఇక్కడున్న చెట్లు సంజీవని వృక్షాలుగా మారాయని నమ్ముతారు. పౌర్ణమినాడు బ్రాహ్మీ సమయంలో గిరి ప్రదక్షిణ చేస్తే ఆరోగ్యం బాగుపడటంతోపాటు సకల శుభాలూ కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి. ఆలయ అభివృద్ధిలో భాగంగా గిరి ప్రదక్షిణ చేసే మార్గాన్నీ మరికొంత అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు భక్తులు పాల్గొన్నారు .

యాడికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

## పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి వేడుకలు



**యాడికి డిసెంబర్ 15 సీమకిరణం:** మండలంలోని ఆర్యవైశ్య సంఘం వాసవీ సేవా సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మెయిన్ రోడ్డు లోని పంచాయతీ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పాలాభిషేకం చేశారు. తర్వాత పూలమాలలు వేసి పొట్టి శ్రీరాములు అమరహే అంటూ పంచాయతీ కార్యాలయం చుట్టూ ప్రాంతాల్లో నినాదాలు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో జయవరం చంద్రశేఖర్ వాసవి సేవా సంఘం ప్రెసిడెంట్, కేదార్ రంగనాథ్, పవన్ కుమార్, సతీషు, శ్రీహరి ,మురళి, జిఎస్టి రవి, అనిల్, ప్రదీప్, మారుతి ప్రసాద్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

3వ రోజు లాయర్లకు మద్దతు తెలిపిన

# మాజీ ఎమ్మెల్యే వర్గీయులు

**ధర్మవరం డిసెంబర్15 సీమకిరణం** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణం ఆర్డిఓ కార్యాలయం ఎదురుగా లాయరు 3వ రోజు నిరాహార దీక్షలో నిర్వహిస్తున్నారు. వారికి



మద్దతుగా మాజీ ఎమ్మెల్యే గోను గుంట్ల సూర్యనారాయణ వర్గీయులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. డిష్ రాజు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ హక్కు చట్టం ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 27 ఆఫ్ 23ని వెంటనే రద్దు చేయాలని కోరారు. గొట్లూరు చంద్ర మాట్లాడుతూ.. స్థిరాస్తి విషయములో తగాదాలు ఏర్పడితే పరిష్కరించే అధికారం సివిల్ కోర్టుల పరిధిలో నుంచి తప్పించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే జిల్లాలకు అప్పగిస్తారడం సరైన పద్ధతి కాదని తెలిపారు. ఈ క్రిమినల్ నిర్ణయంపై అప్పిలు అధికారం హైకోర్టుకు మాత్రమే ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలతో సంబంధం లేకుండా సహజ న్యాయ సూత్రాల ఆధారంగా తీర్పులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ తీర్పులు రెవెన్యూ అధికారుల విచక్షణ పై అవకాశం ఉంటుందని తెలిపారు. ఇటువంటి వీరిపై రాజకీయ ఒత్తిళ్లు ఉండే అవకాశం ఉందని, దీనివల్ల సామాన్యుడికి అన్యాయం జరిగే పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు. న్యాయం కోసం పోరాడే లాయర్ లే నేడు పేద రైతుల కోసం నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించడం నిర్వహిస్తున్నారన్నారు. ఎల్లవేళలా లాయర్లకు మాజీ ఎమ్మెల్యే వర్గీయులు అండ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిష్ రాజు, గొట్లూరు చంద్ర, సరితాళ దస్తగిరి, తుంపర్తి పరమేష్, అరవింద రెడ్డి, నబి రసూల్, దుస్తా కృష్ణ, అంబటి బద్రి, రేపాకుల రాజు, బాబయ్య, గణేష్, సాయినాథ్, నాగరాజు, జగదీష్, వెంకటేష్, పోతులయ్య, గ్రంథమనేని నారాయణస్వామి, తేజ తదితరులు పాల్గొన్నారు.

## బటిపిఎస్‌లో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

**మణుగూరు/ పినపాక డిసెంబర్ 15 సీమకిరణం :** మండలంలోనిభద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో సిఈ బిచ్చన్న దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సెమీ క్రిస్మస్



వేడుకలు నిర్వహించారు. బిటిపిఎస్ ఆవరణంలో సీ ఈ బిచ్చన్న క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా బి టి పి ఎస్ చీఫ్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ లోక రక్షకుడు ప్రజలందరి కొరకు పుట్టి ఉన్నాడని, స్నేహము ,శాంతి తో కలిసిమెలిసి జీవించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ఏడి ఎం పార్వతి డివైసిసి డి శ్రీనివాసరావు సివిల్ వన్ ఎస్ ఈ డివి రమణమూర్తి సివిల్ 2 ఎస్ ఈ రాంప్రసాద్ స్టేజి 2 ఎస్ ఈ రమేష్ స్టేజి వన్ ఎస్ ఈ రమేష్ బాబు సూర్యనారాయణ శ్రీనివాసరావు డీఈ లు ఏ డి ఏ లు ఏఈలు కార్మిక సంఘాల నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలలో పసుపులేటి... నాగులవరంలో వైద్య శిబిరాలు ఏర్పాటు

రోగంతో ఏ ఒక్కరూ చనిపోకూడదు అనే నినాదం

కావలి పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ ప్రభాకర్ నాయుడు అధ్యక్షతన వైద్య శిబిరం నిర్వహణ...శిబిరంలో ఎనాల్ హాస్పిటల్ గుండె డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ హాజరు

షుగర్ బీపీ కీళ్ల నొప్పులు ఆయుర్వేధం, దంతాలకు సంబంధించి వైద్యులు ...200 మందికి పైగా రోగులకు ఉచిత వైద్యం పరీక్షలు, మందులు

**కావలి డిసెంబర్ 15 సీమకిరణం :** ఆరోగ్యమే మహాభాగ్యం అనే స్ఫూర్తితో ప్రతి పేదవాడికి వైద్యం అందాలనే దృఢ




సంకల్పంతో పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ శుక్రవారం నాగులవరం గ్రామంలో ఎనాల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ ప్రభాకర్ నాయుడు అధ్యక్షతన మెగా వైద్య శిబిరం నిర్వహించారు . ఈ శిబిరంలో నాగులవరం పంచాయతీ నుండి సుమారు 200 మంది రోగులు వైద్య శిబిరంలో పాల్గొన్నారు.. ఎనాల్ హాస్పిటల్ ప్రముఖ గుండె వైద్య నిపుణులు నాగేంద్ర ప్రసాద్ మరియు కీళ్ల నొప్పులు, మోకాళ్ళ నొప్పులు ,షుగర్ , బిపి ,దంత సంబంధించి ,వైద్య పరీక్షలు నిర్వహించారు. అనుభవజ్ఞులైన సీనియర్ డాక్టర్ ప్రభాకర్ నాయుడు ను చూడంగానే ప్రజలు ఒక్కసారిగా తన వద్దకు వెళ్లి వైద్యం చేయించుకునేందుకు బారులు తీరారు. ఏనాల్ హాస్పిటల్ లో ఎంతో పేరు ప్రఖ్యాతి కలిగిన గుండె వైద్య నిపుణులు నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో గుండె పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని పసుపులేటి చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి,పర్యవేక్షించారు.



అనంతరం రోగులతో ఆయన ఆప్యాయంగా పలకరించారు. ప్రతి డాక్టర్ ని పలకరించుకుంటూ ఎక్కడ రాజీ పడొద్దు ఎంత



ఖర్చైనా వెనకాడొద్దు ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం మీడియాతో పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ కాలం చెల్లి చనిపోతే తప్ప ,ఎవరు కూడా వైద్యం అందగా చనిపోకూడద ని సంకల్పం తో ప్రతి ఊరు, గ్రామాల లో పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు



ఏర్పాటు చేస్తానని చెప్పారు. ఈ ట్రస్ట్ ద్వారా ఒక్క రూపాయి కూడా ప్రజల నుండి తీసుకోకుండా తన సొంత నిధులతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అందరూ బాగుండాలి అందులో నేనుండాలి అనే సిద్ధాంతం ను తండ్రి నేర్పించిన బాటలోనే నడుస్తానని చెప్పారు. ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలు ఎవరైనా సరే సాయం కోరి తన గడప తొక్కితే తనవంతు సాయం చేస్తాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండలం ప్రముఖ డాక్టర్ చంద్రశేఖర్, ఆయుర్వేద స్కానింగ్ స్పెషలిస్ట్ మౌలాలి దంత వైద్య నిపుణులు కావలి డాక్టర్ వినోద్ కుమార్, సంఘమిత్ర హాస్పిటల్ లో పనిచేస్తున్న నరములు స్పెషలిస్ట్ డాక్టర్ శివకుమార్, జనరల్ సర్జన్ ప్రేమ్ చందన్, టి ఎస్ ఆర్ ట్రస్ట్ నిర్వాహకులు పసుపులేటి వెంకటేశ్వర్లు పిఎస్ఆర్ ట్రస్ట్ టీం సభ్యులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులకు రెండో విడతలో

# భూ పంపిణీ చేయాలి

సి పి ఐ (ఎం ఎల్) లిబరేషన్ నేత మావులూరి విశ్వనాథ్

**చిన్నమండెం డిసెంబర్ 15సీమకిరణం:** భూమి లేని ప్రతి రైతు కు రెండు ఎకరాల చొప్పున భూ పంపిణీ చేయాలని సి పి ఐ (ఎం ఎల్) లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా



నాయకులు మావులూరి విశ్వనాథ్ కోరారు శుక్రవారం మండల పరిధి లోని చాకిబండ గొట్టివీడు గ్రామాల్లో ఉన్నసమస్య లను అయన అడిగి తెలుసు కున్నారు. వందల సంఖ్యలో ఎన్నో సంవత్సరాలుగా. అనుభవంలో ఉన్న భూములకు పట్టాలు, పాస్సు బుక్కులు కోసం ఎదురు చూస్తున్నా వారికి ఇంతవరకు ఇవ్వలేదని. స్థానిక రైతులు వాపోతున్నార న్నారు ఇప్పుటికైనా భూ పంపిణీ రెండో విడతలోనైనా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఫీ రమణ ఈశ్వర రెడ్డి,వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

ఉక్కు మనిషిగా సర్దార్ వల్లభాయ్, అమరజీవి పొట్టి శ్రీరాములు

# సేవలు చిరస్మరణీయం

**హొళగుంద డిసెంబర్ 15 సీమకిరణం:** ఉక్కు మనిషిగా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలో చిరస్మరణీయమని ఆయన 73వ వర్ధంతి కార్యక్రమంలో ఎం.అమానుల్లా అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



అలాగే అమరజీవిగా పేరుందిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు 71 వ వర్ధంతి కార్యక్రమాన్ని కూడా స్మరిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహనీయులను భరించటం కోసం వారి పుట్టినరోజు మరియు వర్ధంతి రోజులను జరుపుకోవటం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు అలాగే స్వాతంత్ర సమరయోధులలో భారతమాత ముద్దుబిడ్డ రాజ్యాంగ హక్కుల కమిటీ చైర్మన్గా భారతరత్న దివంగత కాంగ్రెస్ నేత సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందారని అలాగే ఉక్కుమనిషిగా పేరుంది ఎన్నో ప్రశంసలను మహానేత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. అదేవిధంగా ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి తమ ప్రాణాలను అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కూడా నేడు కావటంతో, అలాంటి వారిని స్మారించుకోవటం తమ జన్మ హక్కు అని ఎమ్ అమనుల్లా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు హెచ్ పరసప్ప చాకలి వెంకటేష్ బోయ సుధాకర్ కరిడి వెంకటేష్ రాజు బోయ మల్లేసి బోయ సిద్దమల్ల ఎరుకల బసవ కురువ నాగరాజు ముస్తఫా బోయ రామదాసు తదితర కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు దేశం కోసం ప్రాణాలు విడిచిన మహనీయులకు నివాళులు అర్పించడం జరిగిందన్నారు.

షష్ఠి ఉత్సవాలలో అధికారులందరూ...

# అప్రమత్తంగా వ్యవహరించండి

ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి

**బిక్కవోలు డిసెంబర్15 సీమకిరణం:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి ఉత్సవాలు ఘనంగా



నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న విషయం విదితమే అయి తే శుక్రవారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద సుబ్రహ్మ ణ్యేశ్వర షష్టి పురస్కరించుకొని ఏర్పాట్ల పరిశీలనపై ఫెస్టివల్ కమిటీ, గ్రామ పెద్దలు మరియు రెవిన్యూ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, దేవాదాయ ధర్మాదాయ, ఇరిగేషన్,విద్యుత్, పోలీస్ శాఖల తో అనపర్తి శాసనసభ్యులు




డాక్టర్ సత్తి సూర్య నారాయణ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి రోజున స్వామి వారి దర్శనార్థం భారీ ఎత్తున భక్తులు వస్తారని కనుక వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, అలాగే భక్తుల భద్రత విషయంలో పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు నిర్వహించాలని, ట్రాఫిక్ కి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అదేవిధంగా దొంగతనాలు జరిగే అవకాశం కూడా ఉందని దర్శనానికి వచ్చే భక్తులు ఎక్కువసేపు లైన్ లో నిలబడవలసి వచ్చి ఆ చిరాకును మీపై చూపించిన సానుకూలంగా స్పందించి నచ్చ చెప్పాలి తప్ప ఏ విధమైన దురుసు ప్రయత్నాలు చేయవద్దని అలా చేసి శ్రీరంగంలో జరిగిన పరిస్థితిని ఎక్కడ తీసుకురావద్దని అటువంటిదేమీ జరగకుండా పోలీస్ శాఖ వారు ప్రణాళికలు తయారు చేసుకోవాలని అదేవిధంగా మిగిలిన శాఖ వారు మరియు ఆలయ కమిటీ వారు తగిన ఏర్పాట్లు, ప్రణాళికలు తయారు చేసుకోవాలని ఆలయ కమిటీ వారిని, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు రొంగల అప్పాజీ, కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి (కేపిఆర్ సత్తిబాబు), మండల కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి), వైస్ ఎంపీపీ బుద్దాల కన్నారావు, సర్పంచ్ సరెళ్ళ సుమలత, శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ చైర్మన్ తమ్మిరెడ్డి నాగ శ్రీనివాస రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు జంగా మురళీ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ తొండాపు శ్రీలక్ష్మి, గువ్వల సత్తిరెడ్డి, యమసాని రవీంద్ర పాపారెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు,పాల్గొన్నారు.

# టీడీపి పార్టీ ఆశా వర్కర్లకు అన్ని విధాలుగా అండగ ఉంటుంది

తక్షణమే అంగన్ వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి:టిడిపి

**యాడికి డిసెంబర్ 15 సీమకిరణం** మండల కేంద్రంలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నాలుగవ రోజు రిలే నిరాహార దీక్ష కు యాడికి తెలుగు దేశం మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి తమ సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్స్ తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుంటే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం జగన్ ముఖ్యమంత్రిగా తమ బాధ్యతలు విస్మరించి అంగన్వాడీ వర్కర్లు నిర్వహిస్తున్నటువంటి తమ విధులను సచివాలయ ఉద్యోగస్తులకు అప్పగిస్తానని చెప్పడం చాలా శోచనీయమని అన్నారు. న్యాయమైన కనీస వేతనాలు అడగడం తప్పు కాదని పక్క రాష్ట్రాల్లో జీతాలు ఎక్కువగా ఉండి ఆంధ్రప్రదేశ్ లో తక్కువ ఉండడం వల్ల వారు రూ.26,000 జీతం పెంచమని అడగడం,పదవి విరమణ సందర్భంగా వాళ్లకు రావాల్సి నటువంటి రెమ్యూనరేషన్ ఎక్కువ అడగడం తప్పేముందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీని అమలు



చేయాలని, అద్దెలకు నిర్వహిస్తున్నటు వంటి కేంద్రాలకు నెలనెల కిరాయి వేయమని అడగడం, నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అడగడం, అలాగే 62 సంవత్సరాలు పదవి విరమణ అడగడం ఏమి నేరమని చేశారని అన్నారు. అంగన్వాడి వర్కర్స్ న్యాయమైన కోరికలు తీరేవరకు వారికి మద్దతుగా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, బీసీ సెల్ అధికార ప్రతినిధి మధురాజు, మాజీ ఎంపీటీసీ దడియాల ఆది, బొట్టు శేఖర్, తెలుగు యువత ఉపాధ్యక్షులు తాంద్రవిక్రమ్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గండికోట లక్ష్మణ్, భయపరెడ్డి, పాస్టర్ విజయ్, నీలకంఠారెడ్డి, మాజీ సర్పంచ్ బాలాంజనేయులు, ఉప్పలపాడు రామాంజి, రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ నరసింహులు, శ్రీనివాసులు, నరసింహ చౌదరి, దాదాభాష, గంగాధర్, సుభాన్, ఆదినారాయణ, నారాయణస్వామి, వెంకటేష్, దివాకర్ రెడ్డి, ఆంజనేయులు, పూల తోట చంద్ర, జనసేన మండల కన్వీనర్ సునీల్ , టి ఎన్ టి యు సి జగన్మోహన్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీమకిరణం SEEMAKIRANAM TELUGU DAILY జాతీయ తెలుగు దినపత్రిక



### నిండు గర్భిణీ గిరిజన మహిళకు...

## సంయుక్త సేవా సంస్థ ద్వారా ఆసరా

**కావలి డిసెంబర్ 15 సీమకిరణం :** గిరిజన కుటుంబానికి చెందిన నిరుపేదరాలైన నిండు గర్భిణీ యేసు రాణి దంపతులు కూలి పనులు చేసుకుంటూ ఉన్నారు. స్వంతగృహము



కూడా లేక పట్టలు కట్టుకోని జీవిస్తున్నారు. ఈసంధర్భములో గర్భం దాల్చి ఎటువంటి సహాయం లేక ఎన్నో బాధలు పడుతున్న నేపథ్యంలో ల్యాబ్ టెక్నిషన్ హారీష్ మానవతా దృక్పధముతో.సంయుక్త సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర దృష్టికి తీసుకెళ్లిన పిదప శుక్రవారం సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర అభ్యర్థన మేరకు విశ్రాంత లెక్చరర్ ఎం వి ప్రసాద్ రావు దాతృత్వముతో ఒక మంచము ఏర్పాటు చేయడమైనది. అలాగే మరి కొందరు దాతలు జస్వంత్ డానియల్, ఓ శ్రీనివాసులు, కే శ్రీనివాసులు, మానస, లిఖిత, శాంతి వర్ధన్, సహకారంతో బియ్యం,నిత్యావసర వస్తువులు మరియు నగదు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు మరియు విశ్రాంత బి సి వెల్ఫేర్ ఆఫీసర్ షేక్ ఖాదర్ భాషా , రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మరియు విశ్రాంత లెక్చరర్ యమ్ వి యన్ ప్రసాద్ రావు , ల్యాబ్ టెక్నీషియన్ హరీష్ , సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత వసతిగృహ సంక్షేమాధికారి, వివిధ స్వచ్ఛేంద సంస్థల గౌరవ అధ్యక్షులు ఖాదర్ బాష మాట్లాడుతు క్లిష్ట పరిస్థితిలో ఉన్న నిరుపేద గిరిజన కుటుంబ స్థితి గతులను సంయుక్త సేవా సంస్థ అధ్యక్షులు సురేంద్ర దృష్టికి వచ్చిన వెంటనే ప్రభుత్వ వైద్యశాల వైద్యులతో సంప్రదించి వారి సహకారంతో సకాలంలో వైద్యం ఏర్పాట్లు చేయడం జరిగిందని,ప్రస్తుత పరిస్థితుల్లో ఏసురాణికి వైద్యులు పూర్తి సహాయ, సహకారం అందించి సాధారణ కాన్పుకు ప్రయత్నం చేయాలని కోరారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా ఏసురాణి కుటుంబమునకు సహాయ సహకారములు ఏర్పాటు చేసినందులకు గంగపట్నం సురేంద్రకు మరియు సకాలంలో స్పందించి తోడ్పాటు ఇచ్చిన దాతలకు ద, ల్యాబ్ టెక్నిషిన్ హరీష్ కు అభినందనలు తెలియచేస్తున్నానని తెలిపారు.

## ఉరవకొండ రూరల్ సిఐ పై చర్యలు చేపట్టాలి

**కర్నూలు డిసెంబర్ 15సీమకిరణం :** మహిళల హక్కులను కాలరాస్తున్న అనంతపురం జిల్లా ఉరవకొండ రూరల్ సీ.ఐ పై చర్యలు చేపట్టాలని యస్సీ యస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే



బెలుగుప్ప మండలం తగ్గుపర్తి గ్రామానికి చెందిన వైస్సార్ పార్టీకి చెందిన ఎస్.పద్మావతి w/o లేట్ ఎర్రిస్వామి అను మహిళ తన హక్కులకు భంగం కలిగించిన ఉరవకొండ రూరల్ సి.ఐ పై చర్యలు చేపట్టాలని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయించి ఫిర్యాదు చేయడం జరిగింది. తగ్గుపర్తి గ్రామ పొలిమేరలో ఉన్నటువంటి విష్ణు వేరౌస్ యజమాని ఓబుల నాయుడు అతని కుమారుడు చిరంజీవిల గోడౌన్ లో తాను పెట్టిన సుమారు 300 క్వింటాల శనగలను అమ్ముకొని తన భర్త అప్పు ఉన్నాడని చెప్పి తప్పుడు ప్రామిసరి నోట్లు సృష్టించి దాదాపు 25 లక్షలు కాజేసి తన చేతికి ఎనిమిది లక్షలు ఇచ్చి మోసం చేసినాడని 16.10.2023 వ తేదీన అనంతపురం జిల్లా ఎస్పీ గారికి స్పందనలో అర్జీ పెట్టడం జరిగింది. ఎస్పీ ఎండారస్ మెంట్ ప్రకారం ఉరవకొండ రూరల్ సి.ఐ బాధిత మహిళను విచారించకుండా నిందితులు కమ్మ సామాజికవర్గానికి చెందిన ఓబుల నాయుడు చిరంజీవి లకు కొమ్ముకాస్తూ నిర్లక్ష్యం వహించారని మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. కేసు నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించిన ఉరవకొండ రూరల్ సి.ఐ పై విష్ణు వేర్ హౌస్ యజమాని కమ్మ ఓబులనాయుడు చిరంజీవి లపై చర్యలు చేపట్టి బాధిత మహిళ కురువ పద్మావతి కి న్యాయం చేయాలని ఆమె జిల్లా ఉన్నతాధికారులను కోరారు.

### యువగళం పాదయాత్ర ముగింపు బహిరంగ సభ

## విజయవంతం చేయాలి

**విస్తృతస్థాయి సమావేశంలో వనమాడి కొండబాబు**

**కాకినాడ సీటీ డిసెంబర్ 15సీమకిరణం :** వైసిపి ప్రభుత్వం అరాచక పాలనలో రాష్ట్ర ప్రజలకు భరోసా కనిపిస్తూ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా విజయనగరం భోగాపురం నందు నిర్వహించు బహి రంగ సభకు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని





కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వన మాడి కొండబాబు తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో పేర్కొ న్నారు. ఈ విస్తృత స్థాయి సమావేశంలో కాకినాడ నగరంలో జరుగుతున్న భవి ష్యత్తు గ్యారెంటీ రిజిస్ట్రేషన్ కార్యక్రమం మరియు ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్, యువగళం పాదయాత్ర ముగింపు బహిరంగ సభ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అరాచక పాలనపై ప్రజలకు కొండంత భరోసానిస్తూ నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్రకు అడుగడుగునా రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని వైసిపి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ వినతి పత్రం అందజేయడం జరుగుతుందని యువగళం పాదయాత్ర ఈ నెల డిసెంబర్ 20 వ తేదీన విజయనగరం జిల్లా, నెల్లిమర్ల నియోజకవర్గం, భోగాపురం మండలం, పోలిపల్లి నందు యువగళం ముగింపు సందర్భంగా ఎన్నికల శంఖారావం బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ హాజరవడం జరుగుతుందని ఎన్నికల శంఖారావం బహిరంగ సభకు కాకినాడ సిటీ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు ప్రజలు తరలివెల్లి విజయవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల రమేష్, గదుల సాయిబాబా, చెక్కా శ్రీనివాస్, ఎం.ఎ. తాజుద్దీన్, ఒమ్మి బాలాజీ, తుమ్మల సునీత, మీసాల సునీత, దండుప్రోలు నాగబాబు, సికోటి అప్పలకొండ, ఎం.ఎ. సయ్యద్, కేవీఎస్.మూర్తి, గాది శివ, బంగారు సత్యనారాయణ, నల్లూరి శ్రీనివాస్, ఎండీ ఆన్సర్, దేవు జయలక్ష్మి, రిక్కా లక్ష్మి, కేలంగి ప్రసాద్, పసగడుగుల శేషగిరిరావు, అయిషా, తిరిది ఎల్లయ్యమ్మ, మల్లాడి చిన్న, శేరు శ్రీను, వీరాంరెడ్డి వెంకటలక్ష్మి, పసుపులేటి వెంకటేశ్వరరావు, పాలిక నాని, మేడిశెట్టి చిన్ని, ఎరుపిల్లి రాము, మల్లాడి గంగాధరమ్, కోనాడ ప్రకాష్, బలరామ్, కోడూరి పెద్ద, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా నేనుంటా – అధైర్య పడొద్దు

**చంద్రబాబు గెలుపు కోసం.. కార్యకర్తలు సైనికులుగా పనిచేసే సమయం రానే వచ్చింది...**

**వైకాపా ప్రభుత్వం చేస్తున్న దారుణాలను ప్రజలకు తెలియపరుద్దాం...**

**బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేద్దాం : ఆలూరు తెదేపా ఇన్చార్జి కోట్ల సుజాతమ్మ**

**హొళగుంద డిసెంబర్ 15 సీమకిరణం:** కార్యకర్తలు సైనికులుగా పనిచేసే సమయం ఆసన్నమైనదని ఇందుకు కార్యకర్తలు అధైర్య పడకుండా వైకాపా ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టి ప్రజలను చైతన్య పరచవలసిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కార్యకర్తలకు ఆలూరు తెదేపా ఇన్చార్జి కోట్ల సుజాతమ్మ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆలూరు పట్టణం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో టిడిపి మండల కన్వీనర్ అశోక్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కోట్ల సుజాతమ్మను ముందుగా కార్యకర్తలు శాలువా పూలమాలలతో ఆహ్వానించారు. అనంతరం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆమె కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కార్యకర్తలలో ప్రస్తుతం తమపై ఉన్న అపోహ ను దూరం చేశామని కార్యకర్తలు అవసరమైనప్పుడు ఫోను చేస్తే కూడా తాము వెంటనే స్పందించి వారి సమస్యను పరిష్కరించే దిశగా పోరాటం సాగిస్తానని తెలియపరిచారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పార్టీ కి ఊపిరిగా పనిచేస్తూ చంద్రబాబు గెలుపు కోసం అహర్నిశలు పనిచేయాలన్నారు. నియోజకవర్గంలో మంత్రి స్థానంలో ఉన్న జయరాం నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి మేలు చేయ లేదని, కేవలం శాలువా పూలమాలలు వేయించుకోవడంలోనే సరిపోయిందని, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవసరమైన తాగు,సాగు నీటి కల్పనకు, మౌలిక వసతులైన విద్య వైద్యం ,ఉపాధి ,లాంటి వాటిని కల్పించడంలో విఫలమయ్యారని






మంత్రి జయరాం పేరుతో కార్యకర్తలు వారి అనుచరులు మాత్రమే బాగుపడ్డారని ప్రజలకు మాత్రం ఎలాంటి మేలు చేయలేదని మండిపడుతూ, నియోజకవర్గంలో ఏ గ్రామంలో చూసిన పడకేసిన పారిశుద్ధ్యము, రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ లేక అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రతి ఒక్కరికి తెలియజేసి కార్యకర్తలలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి అలాగే చంద్రబాబు నాయకత్వాన్ని గెలిపించేలా ప్రజలకు కార్యకర్తలే క్లుప్తంగా తెలియజేయాలని సూచించారు. గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యే మంత్రిగా ఉంటూ నగరడోణ రిజర్వాయర్ ను, అలాగే వేదవతి ప్రాజెక్టు నిర్మాణాన్ని సైతం మరచి రైతులను విస్మరించారని అన్నారు. అలాగే పాదయాత్ర నిమిత్తం నిరుద్యోగులకు హామీని సైతం మరచి నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా మోసం చేశారని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు నవరత్నాల పేరుతో నవ మోసాలకు పాల్పడిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అభివృద్ధి బాటలో నడిపించే మంచి నాయకుడిని అలాగే చంద్రబాబు నాయుడును తిరిగి ముఖ్యమం త్రిగా గెలిపించుకోవడం కోసం పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు ముందుకు రావాలని ప్రజలలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాన్ని ముమ్మరంగా ప్రచారం సాగించే తెదేపా గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అన్ని మండలాల పార్టీ సీనియర్ నాయకులు, రాఘుప్రసాద్ రెడ్డి,వందవాగలి రామలింగారెడ్డి,చిన్నహ్యాట శేషగిరి,నేమకల్లు షేక్షావలి, సర్పంచు ఎండి హాల్లి సుధాకర్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు,వివిధ హోదాలలో ఉన్న టిడిపి నాయకులు అనుబంధ సంఘాల నాయకులు యూత్ సంఘాల నాయకులు కార్యకర్తలు తెలుగు యువత ఐటీడీపీ ,టీఎన్ఎస్ఎఫ్, టిఎన్టియుసి నాయకులు నందమూరి నారా కోట్ల అభిమానులు తెలుగు మహిళా సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రజాతి ఔన్నత్యం కోసమే...

## పోరాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములు

**దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి**

**కావలి డిసెంబర్ 15 సీమకిరణం :** శ్రీ పొట్టి శ్రీరాములు 69వ వర్ధంతి సందర్భంగా కావలి పట్టణం ట్రంకురోడ్డులో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి దళిత సంఘర్షణ



సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ఆధ్వర్యంలో శుక్రవారం పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు బాషా సంయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు, తెలుగుజాతి కీర్తి కోసం పోరాటం చేయడమే కాకుండా 1946 నుంచి నెల్లూరు జిల్లాలో అనేక సాంఘిక ఉద్యమాలు జరిపిన మహా నాయకుడు అని అన్నారు. నెల్లూరు దర్గామిట్టలో ఉన్న సంజయ్యశెట్టి హాస్టల్లో అడుగు పెట్టి బడుగువర్గాల పిల్లలను చేర్చి అక్కడే పాకి పనిచేసేవారి పిల్లలకు హాస్టల్లో పెట్టి అన్నం పెట్టేవాడని అన్నారు. అప్పటిలో ఇంటింటికి సారాయి కుంపటి. ఉండటం వల్ల మద్యపానం నిషేధం కోసం అనాటి కలెక్టర్‌తో గొడవపడ్డాడు. సారాయి దుకాణాలన్నీ నెల్లూరు చుట్టు ప్రక్కల ఎత్తివేసేందుకు పోరాటం చేశారని తెలిపారు. బడుగువర్గాలకు ఆదివారం రోజు రంగనాయకుల దేవాలయం ప్రవేశానికి తన వెంట తీసుకుని వెళ్లి పూజలు చేయించినాడని తెలిపారు. మద్యపాన నిషేధమే కాకుండా తన బంధువుల ఇండ్లు అయిన బోగోలు మండలం జువ్వలదిన్నెలోనూ కొన్ని రోజులు గడిపి అక్కడ కూడా దేవాలయ ప్రవేశాలు, మత్స్యకార గ్రామాల్లో సారాయి నిషేధం, రాత్రిపూట పాఠశాలలు నిర్వహించడం, అంటరాని వారి ఇండ్లలో నిద్రించడం వంటి ఎన్నో సంస్కరణలు తీసుకుని వచ్చి స్వయంగా తానే ఆచరించి బడుగువర్గాల కాలనీల్లోనూ నివాసం ఏర్పాటు చేసుకున్నాడని తెలిపారు. అంతటి మహోన్నతమైన సాంఘిక సంస్కర్త, నిస్వార్థ సేవకుడు, తనకంటూ చిన్న గుడిసె కూడా లేకుండా మద్రాసులో బులుసు సాంబమూర్తి ఇంటి బయట నిరాహారదీక్ష చేసి 56 రోజులు ఆమర ణ నిరాహారదీక్షలో ప్రాణాలు అర్పించిన మహాత్యాగశీలి పొట్టి శ్రీరాములు అన్నారు. పూల మాలలు వేసి నివాళులు అర్పించిన వారిలో ముక్కు మోహన్ రావు, మన్మధ, విజయ్ కృష్ణ, చౌటూరి వెంకటరత్నం, చలంచర్ల లక్ష్మయ్య, ఇంకా అనేకమంది పాల్గొన్నారు.

## క్రొత్త బస్సులు రాగానే అన్నీ రూట్లకు బస్సులు

**డయల్ యువర్ డియంలో వెల్లడించిన డిపో మేనేజర్ శ్రీనివాసులు**

**కావలి డిసెంబర్ 15 సీమకిరణం** త్వరలో క్రొత్త బస్సులు రానున్నాయని, ప్రయాణికులు కోరుకున్న గ్రామాలకు బస్సులు నడుపుతామని ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు



పేర్కొన్నారు. శుక్రవారం డయల్ యువర్ డియం కార్యక్రమంలో పాల్గొన్న పలువురు తమ గ్రామాలకు బస్సులు నడపాలని కోరారు. క్రాకుటూరు గ్రామానికి చెందిన వెంకటరామిరెడ్డి తమ గ్రామానికి,కావలికి చెందిన అఖిల్ పెంచలకోనకు నూతన సర్వీస్ లను నడపాలని, అల్లూరుకు చెందిన గోవిందరావు, ఆత్మకూరుకు చెందిన రామిరెడ్డి తమ గ్రామాల బస్సు సమయాలను సవరించాలని, తుమ్మలపెంటకు చెందిన షేక్ నవీసాహెబ్, వైకుంతపురంకు చెందిన వరప్రసాద్ తాము నివాసముంటున్న ప్రాంతం వరకు బస్సును పంపాలని కోరగా వారి విజ్ఞప్తులను పరిశీలించి చర్యలు చెప్పడతామని డియం తెలిపారు. తాళ్లపాలెంకు చెందిన సుమంత్ తమ గ్రామం మీదుగా బస్సును పునరుద్దరించమని కోరగా, రోడ్డు సరిగా లేనందున బస్సును వేరే మార్గంలో నడుపుతున్నామని, రోడ్డు వేసిన పిదప బస్సును పంపుతామని డిపో మేనేజర్ తెలిపారు. తమ డయల్ యువర్ డియం కార్యక్రమానికి స్పందించిన ప్రయాణికులు, ప్రజలకు డియం రాపూరు శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## చలో ఆలూరు కురువ మహా సింహ గర్జనకు తరలిరండి

**మొలగవల్లి శశికళ కృష్ణమోహన్**

**హొళగుంద డిసెంబర్ 15 సీమకిరణం:** మాదాసి కురువ ,మాదారి కురువల చలో ఆలూరు కురవ మహా సింహ గర్జనకు నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటు మండలంలోని కురువ బాంధవులు కూడా ఈ సింహగర్జనలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మొలగవల్లి శశికళ కృష్ణమోహన్ తెలిపారు ఈ సందర్భంగా శుక్రవారం మొలగవల్లి శశికళ కృష్ణమోహన్



దంపతులు మండలంలోని ముద్దటమాగి, పెద్దహ్యాట మరియు ఇతర గ్రామాలలో వారు పర్యటించి కురువ సోదరులు కురువ బాంధవులు నియోజకవర్గంలోని ఆలూరులో ఈనెల 24వ తేదీన డిగ్రీ కళాశాల ప్రాంగణం నందు నిర్వహించబడే చలో ఆలూరు కురువ మహా సింహ గర్జనకు తరలివచ్చి ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఇందులో భాగంగానే ఆమె మాట్లాడుతూ 1956వ సంవత్సరం నుండి కురువలు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని, అప్పటినుండి నేటిదాకా రాజ్యాంగబద్ధంగా కురువలకు ఎస్సీ ధ్రువీకరణ పత్రాలు అమలు చేయడంలో రాజకీయం జరుగుతోందని, అందుకు కురువ బాంధవులంతా ఐక్యంగా ఉండే పోరాటాలతోనే తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చునని అలాంటి సమస్యల పరిష్కరణకు ఈనెల 24వ తేదీన నియోజకవర్గంలో నిర్వహించబడే కురువ మహా సింహ గర్జన వేదిక కావాలని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మార్లమడికి కృష్ణమోహన్, కురువ సంఘ నాయకులు రామ్మోహన్, పెద్ద హేట మల్లయ్య, ముద్దటమాగి గర్జప్ప, హొళగుంద పంపాపతి, సిద్ధప్ప తదితర కురువ సంఘ నాయకులు సోదరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమ్మె ఉధృతం

**డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీల నిరసన... అంగన్వాడీల నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపిన సామకోటి**

**కొత్తచెరువు డిసెంబర్ 15 సీమకిరణం:** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండల కేంద్రం ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ చేస్తున్నటువంటి నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట సిపిఐ సిపిఎం జనసేన తెలుగుదేశం పార్టీ వామపక్ష నాయకులు చేస్తున్నటువంటి కార్యక్రమంలో పాల్గొని వారికి మద్దతు తెలియజేసిన శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ అనంతరం ఈ సందర్భంగా స్థానికంగా శుక్రవారం నాడు ఆయన మాట్లాడుతూ సమ్మో డిమాండ్లను అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి గ్రాట్యూటీ అమలు చేయాలని ఇతర సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ డిసెంబర్ 8 నుండి నిరవధికంగా జరిగిన సమ్మెకు మద్దతుగా అన్ని పార్టీలు అలాగే గర్భవతులు బాలింతలు సున్న నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడి వర్కర్లు మినీ వర్కర్లు హెల్పర్లు అనేక సేవలందిస్తున్న తరుణంలో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చెల్లించక పోవడం చాలా బాధాకరమైన విషయమని అలాగే నిరంతరం నిత్యవసర సరుకులు ధరలు డీజిల్ పెట్రోల్ గ్యాస్ ఆర్టీసీ రైల్వే ధరలు పెరుగుతూ ఉన్నాయేగాని వారికి వేతనాలు మాత్రం పెరగలేదని అంగన్వాడీ వర్కర్లు మినీ వర్కర్లు హెల్పర్లు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం చాలా





కష్టంగా ఉందని అంతేకాకుండా అంగన్వాడి సెంటర్లు నిర్వహణకు సంబంధించిన బిల్లులన్నీ సకాలంలో చెల్లించక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి హామీ నీ నెరవేర్చకపోవడం దురదృష్టకరమని 2022లో నే సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాటివిటీ అమలు చేయాలని తీర్పునిచ్చిందని కానీ మన రాష్ట్రంలో అంగన్వాడీలకి గ్రాట్యుటీ అమలు చేయడం లేదని రిటైర్డ్ అయిన సందర్భంలో నామినేల్ మొత్తం ఇవ్వటం వలన ఒంటరి మహిళలకు కుటుంబాలను లేని వాళ్ళు అనేక ఇబ్బందులు పడుతున్నారని అలాగే మొదలగు తదితరల డిమాండ్లను వెంటనే అమలు చేయాలని అలా అమలు చేయని పక్షాన తెలుగు దేశం పార్టీ వారికి తోడుగా ఉండి వారికోసం పోరాడుతుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ సభా అధ్యక్షులు వెంకటేష్,సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంతియాజ్ భాయ్,నియోజకవర్గ జనసేన నాయకులు అబ్దుల్ ఆబు,డాక్టర్ తిరుపతేంద్ర,జనసేన రాము,సీపీఐ అంజి తదితర సిపిఐ సిపిఎం జనసేన వామపక్ష నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
RNI APTEL / 2018/76380



# అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### నాల్గవ రోజు నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

### మద్దతు ప్రకటించిన యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం ఐజయ్య

**రుద్రవరం డిసెంబర్ 15 సీమకిరణం :** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండల మండలంలోని టీచర్లు ఆయాలందరూ తమ విధులు బహిష్కరించి



ఎమ్మార్వో ఆఫీస్ ముందు దీక్షలో పాల్గొన్నారుదీక్షలో పాల్గొంటున్న అంగన్వాడీలకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామ చంద్రుడు మద్దతుగా నిలిచారు అలాగే యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం ఐజయ్య కూడా మద్దతుగా నిలిచి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా రామచంద్రుడు ఎం ఐజయ మాట్లాడుతూ అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్నటువంటి సమ్మె వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల కూలీల పిల్లలకు మరియు గర్భవతులకు పోశాకహారం, సంరక్షణ, చదువు కరువు అవుతుందన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంగన్వాడీల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్య వైఖరితో సమ్మెను ఆపాలని ప్రయత్నిస్తే అంగన్వాడీలు చేసే అన్ని రకాల పోరాటాలకు తమ సంఘాల తరఫున ప్రత్యక్షంగా పాల్గొంటామన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్ళు మనోజ, బీబి, పద్మ, తిరుపాలమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకే తెలంగాణ కంటే అదనంగా వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, అంగన్వాడీలకు కూడా రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న టిఏ బిల్లులు చెల్లించాలని, సర్వీసులో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని భీమా అమలు చేయాలని మొదలగు డిమాండ్స్ కోసం ఆందోళన లో నినాదాలు చేశారు రాష్ట్ర ప్రభుత్వం, చర్చల పేరుతో కాలయాప చేసి సమ్మె వరకు తీసుకొచ్చిందని, ప్రస్తుతం సమ్మె విచ్ఛిన్నం కోసం రకరకాల కుట్రలు పడు తున్నదన్నారు. కావున సభ్యులందరూ ఐక్యంగా ఉండాలని, డిమాండ్ చేస్తూ తమ సమస్యలను సాధించే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి, సరస్వతి, భవాని, రామేశ్వరి, తో పాటు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

### అమరజీవికి "భారతరత్న" ఇవ్వటమే

# నిజమైన నివాళి

### డాక్టర్ పాదర్తి నాగరాజు డిమాండ్

**కావలి డిసెంబర్ 15 సీమకిరణం :** వాసవి క్లబ్ సేవన్ లైన్స్ మరియు ఆర్యవైశ్య మిత్రులు అధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములుకు 71వ వర్ధంతి" సందర్భంగా కావలి ట్రంక్





రోడ్ లోఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించరు .ఈ సందర్భంగా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ సభ్యులు వాసవి క్లబ్ సెవెన్ లైన్స్ గౌరవాధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు డాక్టర్ పాదర్తి నాగరాజు మాట్లాడుతూ తెలుగు జాతి గుర్తింపు కోసం తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసిన మహనీయుడు అమరజీ పొట్టి శ్రీరాములు అని, నేటి తరానికి అమరజీవి చేసిన త్యాగాలను తెలియాలని గొప్ప మార్పు కోసం ప్రాణాలును సైతం వదిలి వేసిన మహానుభావుల జీవితాలు గురించి నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అది నెరవేరాలంటే అంటే కేంద్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు కి భారతరత్న అవార్డు ప్రకటించడమే మార్గమని డాక్టర్ పాదర్తి నాగరాజు దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి విజ్ఞప్తి చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరూ పొట్టి శ్రీరాములుకు భారతరత్న అవార్డు ప్రకటించాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీనీ అభ్యర్థించాలని డాక్టర్ పాదర్తినాగరాజు కోరారు. అమరజీ పొట్టి శ్రీరాములుకు భారత రత్న అవార్డు ఇవ్వడమే నిజమైన నివాళి అని తెలిపారు.చవల రామకృష్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులందరూ ఏకతాటిపై ఉండాలని, అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను నలుమూలల వ్యాపింప చేసేలా విధంగా, ఆయన మన తెలుగువారి కోసం ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన ధీరుడు అని, జన్మదినాలుగు వర్ధంతి లకు మాత్రమే గుర్తు చేసుకుంటున్నారని, అలా కాకుండా నేటి తరానికి ఆయన చేసిన సేవలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సెవన్ లైన్స్ సభ్యులు కర్నాటి సుబ్బారావు,అనుమాలా శెట్టి శివ, గాదంశెట్టి వేణుగోపాల్ , సువర్ణ హెూమ్ నీడ్స్ శ్రీనివాసులు, ఏల్చూ రవి, మరియు ఆర్యవైశ్య మిత్రులు పోతుగంటి శ్రీకాంత్, చవల రామకృష్ణ, కోటా రమేష్, వాయుగండ్ల వెంకటేశ్వర్లు, గుర్రం వంశీ , చవల రమేష్, చవల మురళి, పబ్బిశెట్టి రాజేంద్ర, గునుపూటి సురేష్, పవన్, ఎన్ వి, తదితరులు పాల్గొన్నారు.

### కన్స్యూమర్ కోర్టు జడ్జి మరియు రాష్ట్ర అధికారులను కలిసిన

# ఏపీ సి ఆర్ పి యఫ్ రాష్ట్ర లీడర్స్

**దగదర్తి డిసెంబర్ 15 సీమకిరణం :** ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు తిరిపాలు గారి ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడలో కన్స్యూమర్ కోర్టు జడ్జి గారిని , జాయింట్ కంట్రోలర్ లీగల్ మెట్రాలజీ, సివిల్ సప్లయ్ డిప్యూటీ డైరెక్టర్, లను కలిసి వారికి







వినియోగదారుల పరిస్థితులు వివరించారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తిరిపాలు మాట్లాడుతూ నవంబర్ 22 వ తేదీ నుండి డిసెంబర్ 8 వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు , ఎక్కడా లాభాపేక్ష లేకుండా క్రమశిక్షణతో స్వచ్ఛందంగా పనిచేస్తున్నామని చెప్పారు వినియోగదారులు ఎక్కడా ఇబ్బందులు లేకుండా వ్యవహరించాలని సూచించారు, విక్రయదారులు నాణ్యత కలిగిన వస్తువులను విక్రయించాలని ఎమ్మార్పీ ధరలకు అమ్మాలని చెప్పారు , రాష్ట్ర ఫోరం ఆధ్వర్యంలో జిల్లాల వారీగా, డివిజన్, మండలాల వారీగా స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, చట్టాలపై అవగాహన చేసుకోవాలని సూచించారు, ఈ సందర్భంగా కన్స్యూమర్ కోర్టు జడ్జి గారు సలహాలు సూచనలు తెలియజేశారు, జడ్జి గారు చాలా చక్కగా చట్టాలను తెలియపరుస్తూ సమస్యలకు పరిష్కారం చూపుతారని కొనియాడారు, రాష్ట్ర సెక్రటరీ శేషయ్య మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలు, విద్యార్థులకు హాస్టల్లో వసతులు, తదితర అంశాలపై సివిల్ సప్లయ్ కమీషనర్, లీగల్ మెట్రాలజీ కంట్రోలర్, ఫుడ్ సేఫ్టీ అధికారులు మా ఫోరం సభ్యులకు పరిశీలించి అవగాహన కల్పించడానికి అవకాశం కల్పించాలని కోరారు, అధికారులు ఫోరం సభ్యులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిని అధికారులతో కలిసి పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు, అధికారులు సానుకూలంగా స్పందించారని చెప్పారు, విద్యార్థులకు బాధ్యతగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన ఫోరం సభ్యులను మనస్ఫూర్తి గా అభినందిస్తున్నామని చెప్పారు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫోరం సభ్యులు నీతి నిజాయితీ గా పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తిరిపాలు, రాష్ట్ర సెక్రటరీ శేషయ్య , రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఉదయ్ కుమార్, పల్నాడు జిల్లా సెక్రటరీ లాజర్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు జాన్ పాల్, అంబేద్కర్ కోనసీమ జిల్లా చైర్మన్ అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

### అంగన్ వాడీల న్యాయమైన కోర్కెలను...

# తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలి

### ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందించే వారధులు అంగన్ వాడీలు : కావలి ఉమెన్ ఫోర్స్ డిమాండ్

**కావాలి డిసెంబర్ 15సీమకిరణం :** డిసెంబర్ 12వ తేదీ నుండి సమ్మె చేస్తున్న అంగన్ వాడీ వర్కర్స్ – హెల్పర్స్ నాలుగేళ్లుగా ఏపీ ప్రభుత్వం తోపలుదఫా చర్చలు జరిపి తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోయే సరికి సమ్మె తప్ప దని ముందుగానే నోటీసు ఇచ్చినా ,ప్రభుత్వం పట్టించు కోకపోవడంతో వారు 12, 13, 14 , 15 వ తేదీ కూడా సమ్మెలోనే ఉండాల్సి వచ్చింది తెలిపారు. ఎందుకు కావలి పట్టణంలోని కావలి ఉమెన్ ఫోర్స్ మహిళా మండల సభ్యులు సంఘీభావం తెలిపారు అనంతరం ఉమన్ ఫోర్స్ కన్వీనర్ పి శారదా మాట్లాడుతూ.ఒక్కొక్క అంగన్ వాడీకి 40 ఏళ్ల సర్వీసు ఉన్నవాళ్లు , రిరైర్ కాబోతున్నవారూ ఉన్నారు అని చెప్పారు. తమ శ్రమను ప్రభుత్వ పథకాలలను బాలలకు , విద్యార్థులకు అందజేసే వంతెనగా వారు కృషిచేస్తుంటే ,2019 ఎన్నికలలు ముందే వారి సమద్యలు తెలిసి , తప్పక సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీలైతే ఇచ్చినప్రభుత్వం , గెలిచాక నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం అప్రజాస్వామికం అని మండిపడ్డారు. పదివేల జీతం పెరుగుతున్న నిత్యావసర వస్తుధరలకు



ఏమాత్రమూ పోవడం లేదని.రు. 26,000/ లకు జీతాలు పెంచి , సమానపనికి సమాన జీతాలు ఇవ్వమని , రిటైర్ అయ్యాక గ్రాట్యూటీ ఇవ్వాలని , తమ విధులకు తీవ్ర ఆటం కంగా ఉన్న " ఆప్" ను నిలోపివేయాలనే వారివి " గొంతెమ్మ కోరికలు " కాదు అని చెప్పారు..48 ఏళ్లు సర్వీసు చేసి చని పోయిన అంగన్ వాడీలకు మట్టి ఖర్చులు కూడా ఇవ్వక పోవడం దారుణం అని అన్నారు! ప్రభుత్వ సంక్షేమ పథకాల న్నిటినీ అంగన్ వాడీలకు అందజేయమనడం న్యాయమే అని చెప్పారు.యాప్ల నిర్వహణ , పదోన్నతుల్లో రాజకీయ జోక్యాలను ఆపి అంగన్ వాడీల అన్ని న్యాయమైన కోరికలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలి కోరారు. హామీలను ఇచ్చి వదిలేసే గత ప్రభుత్వాలకు భిన్నమైన ప్రభుత్వం అని నిరూపించుకోవాలి తెలిపారు.మాట తప్పని , మడమ తిప్పని నైజం నిజమైతే " బలవంతంగా సమ్మెను ఆపే ప్రయత్నాలు కాకుండా నిరంతర శ్రామికులైన అంగన్ వాడీ వర్కర్స్ హెల్ప ర్స్ కోరికలను తీర్చి సమ్మెను సంతోషంగా విరమింపజేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి. శారద, కన్వీనర్ , ఎస్ ప్రభావతి ప్రెసిడెంట్ నాగమణి , వైస్ ప్రెసిడెంట్ సుజాత , యశోద , అరుణ , విద్యావతి తదితర కార్యవర్గ సభ్యులు , కావలి ఉమెన్ ఫోర్స్ టీం పాల్గొన్నారు.

## గోకవరం లో నాలుగురోజుకు చేరుకున్న ఆశా వర్కర్స్ నిరవధిక సమ్మె

### సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు

### జనసేన, టిడిపి, నాయకులు సమ్మెకు మద్దతు

**తూర్పుగోదావరి / గోకవరం డిసెంబర్ 15 సీమకిరణం** గోకవరం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నాలుగోవ రోజుకు చేరుకున్న ఆశా వర్కర్లు.



ఈ సందర్భంగా యూనియన్ సెక్టార్స్ బి రాజ్యలక్ష్మి, జి విజయ కుమారి, యమ్ మాలతి ల పత్రిక సమావేశంలో మాట్లాడుతూ మహిళా సాధికారత పేరుతో జగన్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం మినహా మహిళలకు చేసిందేమీ లేదని విమర్శించారు. కరోనా సమయంలో ఆశా కార్యకర్తలచేత గొడ్డు చాకిరీ చేయించుకుని వేతనాలు పెంచమనేసరికి జగన్ ప్రభుత్వం మొహం చాటేస్తుందని ఆరోపించారు. సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జనసేన పార్టీ జిల్లా సెక్రెటరీ, దోసపాటి సుబ్బారావు రూరల్ మండల రైతు అధ్యక్షుడు ప్రగడ ప్రభాకరం, మౌగుల మురళి ఆశ వర్కర్ల సమస్యలు నిరవధిక సమ్మెకు మద్దతుగా మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ విధానాల వలన అన్ని వర్గాల ప్రజలు అన్ని సామాజిక తరగతుల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం మారగానే ఆశాల సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. శ్రామిక మహిళల పట్ల జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తప్పుపట్టారు. అలాగే గోకవరం మండలం టిడిపి నాయకులు ఎక్స్ ఎంపీపీ అశోక్, ఎక్స్ ఎంపీటీసీ పులపర్తి బుజ్జి, టౌన్ సెక్రెటరీ దున్నూరు లాజర్ టిడిపి నాయకులు మాట్లాడుతూఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఒకవేళ సమస్య పరిష్కరించకపోతే నిరసన స మ్మెకు మద్దతు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్లు సెక్రటరీలు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 15 సీమకిరణం :** చుంచుపల్లిమండలంలోని బాబు క్యాంప్ గ్రామపంచాయతీ పరిధిలోని వాసవి సూపర్ మార్కెట్ వద్ద చుంచుపల్లి మండల ఆర్యవైశ్య



మహాసభ సభ్యులు, ఆర్యవైశ్య సంఘ కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరా ములు వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ సభ్యులు వెచ్చ అశోక్ కుమార్ మాట్లాడుతూ 16.3.1901 లో గురువయ్య మహాలక్ష్మి దంపతులకు నెల్లూరులో జన్మించిన పొట్టి శ్రీరాములు విద్యాభ్యాసం ఉమ్మడి మద్రాస్ రాష్ట్రములో జరిగింది. తరువాత ఇంజనీరింగ్ విద్యా ముంబైలో చేశారు. ఆ తరువాత మహాత్మా గాంధీ స్థాపించిన సభర్మతి ఆశ్రమంలో గాంధీ శిష్యుడుగా చేరి భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. మద్రాస్ రాష్ట్రంలో తెలుగు వారూ పడుతున్న బాధలు చూసి బాషా ప్రాతిపదికన సెపరేట్ రాష్ట్రము కోసం ఆమరణ నిరాహార దీక్ష 58 రోజులు చేశారు. వారు దీక్షలో ఉండగానే 15.12.1952 లో అమరులు అయినారు. 29.12.1952 న నెహ్రూ ఆంధ్రప్రదేశ్ ను ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటిం చారు. 1.11.1953 న కర్నూల్ రాజధాని గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఏర్పడినది. తర్వాత హైద్రా బాద్ ను రాజధాని గా మార్చారు. 2014 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రన్నీ తెలంగాణ ఆంధ్రగా విభజించడం జరిగింది. 15 డిసెంబర్ పొట్టి శ్రీరాములు వర్ధంతి తెలుగు రాష్ట్రాలలో జరుపు కోవటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి రమేష్, దాచేపల్లి పిచ్చయ్య, దాచేపల్లి హరికృష్ణ, వెచ్చ అశోక్ కుమార్, వారణాసి బాబు, కళ్యాణ్ పాల్గొన్నారు.

### అంగన్వాడీల సమస్యలను

# వెంటనే పరిష్కరించాలి

### డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీల నిరసన

### జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నల్లాని రమేష్ నాయుడు

**తాడిపత్రి డిసెంబర్ 15 సీమకిరణం** అంగన్వాడీల న్యాయపరమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,సుప్రీంకోర్టు





తీర్పు ఇచ్చి రెండు సంవత్సరములు గడుస్తున్న ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని ఆమ్ ఆద్మీ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నల్లాని రమేష్ నాయుడు ఆరోపించారు.శుక్రవారం నాడు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వ ర్యంలో అనంతపురం జిల్లాలోని తాడిపత్రి పట్టణంలో స్థానిక యంఆర్ ఓ కార్యాల యం ఎదురుగా నిర్వహిస్తున్న సమ్మె నాలగ వ రోజు కు చేరుకున్న సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించి ఆమ్ ఆద్మీ పార్టీ తరపున సంఘీభావం తెలియజేశారు.అనంతరం ఆపార్టీ జిల్లా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నల్లాని రమేష్ నాయుడు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే తెలంగాణకు మించిన వేతనాలు ఇస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత అంగన్వాడీలను మోసం చేసిందని ఆయన విమర్శించారు.ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలని పిల్లలు గర్భిణీ బాలింతలకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరుతూ ఒకవైపు చాలీచాలని వేతనాలతో మరోవైపు రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో కొనుగోలు చేయలేక అంగన్వాడి వర్కర్స్ అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ఇలాంటి పరిస్థితులలో వేతనాలు పెంచాలని ఎన్నో సంవత్సరముల నుండి న్యాయబద్ధమైన ఆందోళన చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు మరోవైపు సుప్రీంకోర్టు ఉద్యోగులకు కనీస వేతనం 26,000 ఉండాలని ఆదేశించినప్పటికీ ప్రభుత్వం ఆదేశాలను పెడచెవిన పెట్టిందని విమర్శించారు అంగన్వాడీ సిబ్బందికి పిఎఫ్ గ్రాడ్యుట్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.2015 సంవత్సరం నుండి అంగన్వాడీ సిబ్బందికి టిఏ బిల్లులు ఇవ్వలేదని దీంతో వీరంతా అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు ఇప్పటికైనా బకాయిలు మంజూరు చేయాలని అలాగే సర్వీసులో ఉండి మృతి చెందిన వారి కుటుంబం నుండి మరొకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని అన్నారు. ఇలాంటి సమయంలో మంత్రులు అవహేళన చేస్తూ మాట్లాడడం సరైంది కాదన్నారు.దీనికి తోడు ఏకంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అంగన్వాడీ కేంద్రాలకు వేసిన తాళాలను పగలగొట్టే పరిస్థితి వచ్చిందంటే అంగన్వాడీ లకు దీక్షలకు జంకినట్లే నన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు జరిగే పోరాటాలకు మా ఆమ్ ఆద్మీ పార్టీ తరపున తమ మద్దతు ఉంటుందని తెలిపారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగ తమ ప్రభుత్వ పాలన సాగిస్తుందని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం దీర్ఘకాలంగా అపస్మృతంగా ఉన్న అంగన్వాడి సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని ఆయన ప్రశ్నించారు.తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు అంగన్వాడీలంత ఐక్యంగా ఉద్యమించాలని ఆమ్ ఆద్మీ పార్టీ పక్షాన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఫిల్టర్ బీడీ బాషా, అమర్నాథ్ రెడ్డి, వేణుగోపాల్ స్వామి, వరలక్ష్మి, యశోద, మావుళ్ళమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ టికెట్టు వడ్డెర్లకు గ్రీన్ సిగ్నల్

### నారా చంద్రబాబు నాయుడు కలిసిన దళవాయి కుటుంబ సభ్యులు దళవాయి వెంకటనారాయణ, వడ్డే సిమెంట్ పోలన్న


### వడ్డెర్లకు అసెంబ్లీ టికెట్లు కేటాయిస్తానని గట్టి భరోసా ఇచ్చిన చంద్రబాబు

### పుట్టపర్తి అసెంబ్లీ టికెట్టు కు దళవాయి కుటుంబ సభ్యులపై అధినేత మొగ్గుచూపుతున్నట్టు సర్వత్రా వెల్లడి

**కొత్తచెరువు డిసెంబర్ 15 సీమకిరణం:** పుట్టపర్తి అసెంబ్లీ టికెట్టు టీడీపీ పార్టీ వడ్డెర్లకు కేటాయించినందుకు శ్రీ సత్యసాయి జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు జరిపిటి కృష్ణమూర్తి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపు మేరకు గురువారం నాడు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను శ్రీ సత్యసాయి జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు జరిపిటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో కలిసి పుట్టపర్తి అసెంబ్లీ స్థానాన్ని వడ్డెర్ల కు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు వారి విజ్ఞప్తి మేరకు 2024 సార్వత్రిక ఎన్నికల్లో కచ్చితంగా పుట్టపర్తి అసెంబ్లీ స్థానాన్ని వడ్డెర్ల కేటాయిస్తున్నారని మాట ఇచ్చారు. దీని దారిమల ఉమ్మడి జిల్లాలో వడ్డెర్లను చైతన్య పరుస్తూ, అనేక సాంఘిక సేవా కార్యక్రమాలలోవిరివిగా పాల్గొని, అన్నదానం వస్త్రదానం ఆర్థిక సహాయం అందిస్తున్న దళవాయి కుటుంబ సభ్యులను పరిగణలోకి తీసుకొని వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జరిపిటి కృష్ణమూర్తి పత్రికా సమావేశంలో మాట్లాడుతూ అనాధికాలంగా స్వాతంత్రం సాధించిన నాటి నుండి నేటి వరకు తెలుగు రాష్ట్రాల చరిత్రలోనే వడ్డెర్ల తొలి విజయంగా



యావత్ వడ్డెర్లు గర్వపడుతున్నారన్నారు. వడ్డెర్ల చరిత్రలో తొలి సోపాన మెట్టుగా 2024 సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా వడ్డెర జాతి బిడ్డలు అందరు కృషి చేస్తారని ఆయన అన్నారు. మాపై నమ్మకం ఉంచి పుట్టపర్తి అసెంబ్లీ నియోజకవర్గాన్ని వడ్డెర్ల కేటాయించడం మా జాతికి శుభపరిణామం అన్నారు. రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో పుట్టపర్తి గడ్డపై వడ్డెర జాతి బిడ్డల సత్తా చాటుతామని అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని మా అభ్యర్థి గెలుపునకు అన్ని విధాలా కృషి చేస్తామని,వడ్డెర జాతి బిడ్డలు ఆశయాన్ని నెరవేర్చే దిశగా వర్గ విభేదాలు లేకుండా అందరూ ఏకతాటి పైకి వచ్చి జాతి బిడ్డ విజ యానికి



కంకణం కట్టుకొని అనాదికాలం నుండి ఎస్టీ సాధన పోరాటాన్ని కార్యరూపం దాల్చే విధంగా కష్టపడతామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అలాగే దళవాయి కుటుంబ సభ్యులు పుట్టపర్తి అసెంబ్లీ టికెట్ కేటాయించాలని దళవాయి వెంకటనారాయణ, వడ్డే సిమెంట్ పోలన్నలు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు వెంకటేశ్వర రావు, తిరుపతి వడ్డెర్ల సంఘం గౌరవాధ్యక్షులు సుబ్బారావు, తదితర రాష్ట్ర వడ్డెర నాయకులు పాల్గొన్నారు.

## పట్టపగలే అంగన్వాడీ కేంద్రాల...
# తాళం పగులగొట్టిన దొంగ ప్రభుత్వం

**ఆలూరు డిసెంబర్ 15 సీమకిరణం :** రాష్ట్రంలో నియంత పాలన చేస్తున్న వైసిపి ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని సిఐటియు జిల్లా



సహాయ కార్యదర్శి కెపి.నారాయణ స్వామి తెలిపారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కానీసవేతనం 26 వేలు పెంచాలని, ఉద్యోగ బద్రత, పిఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కొరినందుకు అరెస్ట్ లు,కేసులు బనాయిస్తూ నిర్లక్ష్యం చేయగా సమ్మె లోకి వెళ్లగా నేడు పట్టపగలే ఇళ్లలో దొంగలు పడినట్లు ప్రభుత్వ ఆదేశాలతో రెవెన్యూ, సచివాలయ, ఐసిడిఎస్ అధికారులతో అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టడాం ఈ దొంగ ప్రభుత్వానికే చెల్లుతుందన్నారు.రాష్ట్రంలో ని వివిధ రంగాల కార్మిక,కర్షకులు ఆగ్రహానికి గురికాక తప్పదని తెలిపారు. బెదిరింపులకు, కేసులకు, దాడులకు భయపడే ప్రసక్తేలేదని అన్నారు.అంగన్వాడీ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం ఆగదని తెలిపారు.

# టిడిపిలో చేరిన జనసేన నాయకులు

**పార్వతీపురం డిసెంబర్ 15 సీమకిరణం:** పార్వతీపురం పట్టణానికి చెందిన జనసేన పార్టీ నాయకులు జీవి రమణారావు, వంగల దాలి నాయుడు టిడిపిలో చేరారు. శు



క్రవారం స్థానిక లైన్స్ కళ్యాణ మండపంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బోనెల విజయచంద్ర ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో టీడీపీ అరకు పార్లమెంట్ ఇన్చార్జ్ కిడారి శ్రావణ్ సమక్షంలో వారు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గడ్డు పరిస్థితుల్లో ఉందని, ఆ పరిస్థితిలో ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని కాపాడే శక్తి టిడిపి అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడుకు ఉందన్నారు. అస్తవ్యస్తమైన ఆంధ్రప్రదేశ్ ని కాపాడుకునే బాధ్యత రాష్ట్ర ప్రజలందరికీ ఉందని, దీనిలో భాగంగానే తమ వంతుగా టిడిపిలో చేరి రాష్ట్ర భవిష్యత్తును కాపాడేందుకు తమ వంతు సహాయం అందించేందుకు జనసేన నుండి టిడిపిలోకి చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, మాజీ చైర్పర్సన్ ద్వారాపురెడ్డి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజు కొనసాగిన అంగన్వాడీల సమ్మె

### పాల్గొన్న టిడిపి జనసేన




**పెద్దవడుగురు డిసెంబర్15 సూర్యన్యూస్ :** ప్రభుత్వం ముందు పలు డిమాండ్లు ఉంచిన అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ చేపట్టిన సమ్మె మూడో రోజుకు చేరుకున్న సందర్భంగా టిడిపి జనసేన మద్దతు పలకడం జరిగింది ఈ సందర్బంగా జనసేన ఇంచార్జ్ దూద్ వలి మాట్లాడుతూ ఇంట్లో తల్లిదండ్రులతో సమానంగా పిల్లలు అందరిని మీ పిల్లలు గా చూసుకుంటున్న మీకు ఈ ప్రభుత్వం మొండిచేయి చూపడం బాధకారం అని మీరు ఎవరికీ బయపడల్సిన అవసరం లేదు అని దైర్యంగా ముందుకెళ్లండి అని యూనియన్ సభ్యులకి భరోసా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేష్ రెడ్డి, జయరాం, బాబా ఫకృద్దీన్ పెద్దన్న రాజు ప్రసాద్ దాదా వలి సురేష్ వేణు హరి కృష్ణ పవన్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్,
# హెల్పర్స్ యూనియన్ సమ్మె

### సంఘీభావం తెలిపినఅళహరి సుధాకర్

**కావలి డిసెంబర్ 15 సీమకిరణం :** అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకి జనసేన పార్టీ నాయకులతో కలిసి జనసేన పార్టీ తరపున మహిళలను కలిసి మద్దతు తెలిపిన కావలి





నియోజకవర్గ ఇంచార్జి అళహరి సుధాకర్. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ అంగన్వాడి కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కారించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ రాష్ట్రంలో పసి పిల్లల దగ్గర నుండి పండు ముసలి వాళ్ళ వరకు అందరు జగనన్న బాదితేలే అని ఎద్దేవా చేసారు, జనసేన టీడీపీ ప్రభుత్వంలో మీ డిమాండ్లన్నీ పరిష్కరించే విధంగా కృషి చేస్తాం అని అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్, వారికీ అళహరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు టౌన్ ప్రెసిడెంట్ పొబ్బా సాయి, గాధంశెట్టి రవికుమార్ మానేపల్లి రిషికేష్ ఆలా శ్రీనాథ్ గుంటుపల్లి కృష్ణయ్య తోట శరన్ ఆగస్టీన్ ప్రభాకర్ జ మాలకొండయ్య మల్లికార్జున సందీప్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఛాంబర్ లోకి మంత్రి తుమ్మల

### శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ నాగా సీతారాములు

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 15 సీమకిరణం :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తుమ్మల నాగేశ్వరరావు నూతన సచివాలయంలో



నూతన చాంబర్ లో శుక్రవారం వ్యవసా య, సహకార, మార్కె టింగ్, చేనేత జౌళి శాఖల మంత్రిగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా వేద పండితుల ఆశీర్వచనాలతో స్వాగతం పలికిన అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొని చాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు తుమ్మలను శాలువాతో సత్కరించి, పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు హరిబాబు , జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, యువజన కాంగ్రెస్ నాయకులు సైదుబాబు,బొల్లం. ఉదయ్ కుమార్,సాయి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# కళా నైపుణ్యానికి నిదర్శనం మలబార్ డైమండ్స్ : డాక్టర్ నూరి పర్వీన్

**కడప కల్చరల్ డిసెంబర్ 15సీమకిరణం:** మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూం లో ఈనెల 15 నుండి 18 వరకు నిర్వహిస్తున్న "ఆర్టిస్ట్రీ" బ్రాండెడ్ జ్యువలరీ షో" ఒక విశిష్ట ఆభరణాల ప్రదర్శన అని ప్రముఖ 10 రూపాయల వైద్యులు డాక్టర్ నూరి పరి పేర్కొన్నారు.ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు, జాతి రత్నాభరణా లను ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా హాజరైన డా.నూరిఆర్టిస్ట్రీ షోని వినియోగదారులు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ , డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం "మైన్" ధ్రువీకరించిన వజ్రాభరణాలు, వివాహం , పార్టీ సంబరాల కోసం, "ఎరా" అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి మహిళామణుల మనసు దోచుకునేలా ఉందన్నారు. "ప్రెష్యా" జాతిరత్నాభరణాల సముదాయం, "ఎత్నిక్స్" హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు ఆకట్టుకు నేలా



ఉన్నాయన్నారు. "జోల్" అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలు"డివైన్" భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసేలా ఆభరణాలు ఉన్నాయని చెప్పారు. ఈనెల 18 వరకు నిర్వహిస్తున్న ఈ ఆభరణాల ప్రదర్శనను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సామాజిక సేవా దృక్పథంతో మలబార్ యాజమాన్యం చేస్తున్న కార్యక్రమాలను అభినందనీయమని కొనియాడారు.మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మేనేజర్ లెసన్ మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో భాగంగా, పాత మైన్ డైమండ్ ఆభరణాల మార్పిడిపై వినియోగ దారులు 100% విలువను పొందవ చ్చని తెలిపారు.అలాగే కొత్తగా కొనుగోలు చేసిన డైమండ్ విలువపై 25% వరకు తగ్గింపు ,22 కారెట్ల పాత బంగారం మార్పిడి పై 0 % తగ్గింపును పొందవచ్చని వివరిం చారు. నమ్మకం, పారదర్శక త ,నాణ్యతకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కట్టుబడి ఉందన్నారు .ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మార్కెటింగ్ మేనేజర్ ఇషాక్ బాషా, సిబ్బంది, ఖాతాదా రులు పాల్గొన్నారు.

## నలుగురు అంతర్రాష్ట్ర గంజాయి...
# రవాణా ముఠా సభ్యులు అరెస్ట్

### 80 లక్షలు విలువచేసే 492 కేజీల గంజాయి స్వాధీనం
### ఒక కంటైనర్, ఈ చర్ సీజ్.. వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ

**చిలమత్తూరు డిసెంబర్ 15సీమకిరణం :** గంజాయిని సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా నుండి 80 లక్షలు విలువచేసే 492 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు



నలుగురు ముఠా సభ్యులను ఒక కంటైనర్ ఒక ఈ చర్ స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ వెల్లడించారు. శుక్రవారం చిలమత్తూరు పోలీస్ స్టేషన్ లో హిందూపురం డి.ఎస్.పి కంజక్షన్ తో కలిసి ఎస్పీ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. హిందూపురం డి.ఎస్.పి కంజక్షన్, రూరల్ సీఐ వేణుగోపాల్ ,సిసిఎస్ ఇన్స్పెక్టర్ హేమంత్ కుమార్, చిలమత్తూరు లేపాక్షి ఎస్ఐలు గంగాధర్, గోపి సిబ్బంది కి గంజాయి అక్రమ రవాణా సమాచారం రావడంతో శుక్రవారం ఉదయం మొరంపల్లి, క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా హైదరాబాద్ వైపు నుండి బెంగళూరు వైపుకు వస్తున్న కంటైనర్ వాహనం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న దృశ్యాన్ని డ్రైవర్ గమనించి తన కంటైనర్ వాహనాన్ని కొద్ది దూరంలో ఆపి అక్కడనుండి డ్రైవర్ మృత్యుంజయ పాటిల్, కూర్మి బీ గాహ గ్రామం, మాలి మండలం అర్వాల్ జిల్లా ,బీహార్ రాష్ట్రం, మొహమ్మద్ ఆ పాక్, లాల్ వార గ్రామం ,బిలారి తాలూకా మొరాదాబాద్ జిల్లా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పట్టుకోవడం జరిగిందన్నారు.వారి నుండి సమాచారం రాబట్టిన పోలీసులు శోదా చేయగా ట్రాలీ ముందు భాగంలో ఇనుప రేకులతో ఒక అర ఏర్పాటు చేసి దాని లోపల 246,ప్యాకెట్స్ గంజాయి బయటపడిందని దీంతో లారీ మొత్తాన్ని తనిఖీలు చేయగా 492 కేజీల గంజాయి బయటపడిందని ఎస్పీ వెల్లడించారు.కంటైనర్ లారీ నెంబర్, యూపి .21.సీయన్ .6664 గల వాహనాన్ని స్వాధీనం చేసుకొని వారి నుండి ఇందులో భాగస్వాములు అయినా వారి వివరాలను తెలుసుకున్న పోలీసులు మురుంపల్లి క్రాస్ సమీపంలో ఉన్న గంగోత్రి హెూటల్ వద్ద ఉన్న, గులాం జిలాని తహర్పూర్ గ్రామం బీలారి తాలూకా , మోరాదాబాద్ జిల్లా ,ఉత్తర ప్రదేశ్,మొహమ్మద్ మోసిన్, రూప్ పూర్ గ్రామం బిలారీ తాలూకా మోరాదాబాద్ జిల్లా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వీరిని కూడా అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వీరి నుండి ఒక ఈ చర్ వాహనాన్ని స్వాధీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగిందన్నారు. నలుగురు అంతర్ రాష్ట్ర ముఠా సభ్యులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరిగిందని ఎస్పీ శ్రీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ తెలియజేశారు.

**అభినందించిన జిల్లా ఎస్పీ..** పెద్ద ఎత్తున గంజాయి సరఫరా చేస్తున్న ముఠాను పట్టుకోవడంలో చాకచకంగా వ్యవహరించిన డీఎస్పీ ,కన్జక్షన్ హిందూపురం రూరల్ సిఐ కె వేణుగోపాల్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ హేమంత్ కుమార్, చిలమత్తూరు,లేపాక్షి ఎస్ఐలు వి గంగాధర్, గోపి, సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ శ్రీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ గారు అభినందించారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, అక్రమ మద్యం అసాంఘిక కార్యకలాపాలను సాగించే ఎంతటి వారిని నా ఉపేక్షించమని వాటిపై ఉక్కు పాదం మోపుతామని ఎస్పీ హెచ్చరించారు.

# చిడిపి దేవొక్తి సోషల్ సర్వీస్ ద్వారా ఆర్థిక సహాయం

**కొవ్వూరు డిసెంబర్ 15 సీమకిరణం :** మండలపరిధిలో ని చిడిపి గ్రామంలోని దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ద్వారా చిడిపి గ్రామం లోని దేగపాటి ప్రభాకర్ గారి జ్ఞాపకార్థంగా




అన్నదానం కార్యక్రమం,120 మంది పేదవారికి భోజనాలు ( కొవ్వూరు వాత్సల్య వృద్ధాశ్రమానికి, గోష్పాద క్షేత్రం దగ్గర ఉన్న పేదవారికి,రైల్వే స్టేషన్ దగ్గర పేదవారికి, చిడిపి గ్రామం లోని వృద్దులకు అందించడం జరిగింది, స్పాన్సర్ చేసిన వారు దేగపాటి ప్రభాకర్ గారి గారి కుటుంబం దేవుడు వీరి కుటుంబమును దీవించి అనేకులకు ఆశీర్వాదకరముగ చేయునుగాక ఆమెన్ ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి అబేదేనేగో,కొయ్య పాప ,జడేజా, సంతోష్ ,కిషోర్, పాల్గొన్నారు, పుట్టినరోజు, పెళ్లిరోజు,ఏ సందర్భంగా కాని అనాధాశ్రమాలకు, పేదవారికి, భోజనాలు పెట్టించాలని ఆశపడుతున్నారా అయితే 9391089381 మమ్మల్ని సంప్రదించండి.

## అంగన్వాడీల నిరసన దీక్షకు తెదేపా, భాజపా
# విడివిడిగా సంఘీభావం

**ఆలూరు/హొళగుంద డిసెంబర్ 15 సీమకిరణం:** 2019 ఎన్నికలకు ముందు జగన్ చేపట్టిన పాదయాత్ర సమయంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఆయాలకు ఇచ్చిన మాటను





నిలబెట్టుకోవటంలో అపజయం పాలైన వైకాపా ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డి వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్త నిరసన దీక్షకు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన ఆలూరు నియోజకవర్గం నిరసన దీక్షకు శుక్రవారం నియోజకవర్గ తెదేపా మరియు బిజెపి పార్టీలో విడివిడిగా వారికి సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జి కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం మొండి చేయి చూపుతో సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం ఒట్టు వేస్తూ వారికి మొండి చేయి చూపటాన్ని ఆమె వ్యతిరేకించారు.

**బిజెపి సంపూర్ణ మద్దతు** ఆలూరు తాలూకాలో అంగన్వాడీ వర్కర్స్ సమ్మెకు BJP సంపూర్ణ మద్ధతు తెలిపుతుందని చెబుతూ వారికి సంఘీభావాన్ని తెలిపారు. అనంతరం బిజెపి తాలూకా నాయకులు అసెంబ్లీ కోకన్వీనర్ తెలుగు అంబన్న తదితరులు మాట్లాడుతూ అంగన్వాడీ మహిళలు తమ న్యాయమైన కోర్కెల కోసం పోరాటం చేస్తుంటే ప్రభుత్వం ఆ పోరాటాన్ని అణిచివేత కు పాల్పడడం హేయమైన చర్య అని బిజెపి నేతలన్నారు. వారీ డిమాండ్ లను కేంద్ర ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లే విదంగా జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠకు తెలిపామన్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు రవీంద్ర రావ్, చిదానంద, ఆలూరు బిజెపి మండలం అధ్యక్షులు తలారి గాదిలింగ ,బిజెపి నేతలు భరత్,విష్ణు, శేఖర్, తుంబల బీడు నాగరాజు, మరకట్టు విశ్వనాథ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ- సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను
# వెంటనే పరిష్కరించాలి

### ప్రధాన కార్యదర్శి పాటూరి రవి


**చిన్నగొట్టిగల్లు డిసెంబర్ 15సీమకిరణం** విద్యాశాఖ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని చిన్నగొట్టిగల్లు విద్యాశాఖ సర్వ శిక్ష అభియాన్



ప్రధాన కార్యదర్శి పాటూరి రవి కోఆర్డినేటర్ హేమంత్ ఆధ్వర్యంలో చిన్న గొట్టిగల్లు విద్యాశాఖ సర్వ శిక్ష అభియాన్ సభ్యులు ఎంఈఓ సత్యనారాయణ బి గోపీనాథ్ కు నిరవధిక సమ్మె వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాశాఖ అభియాన్ సమస్యలు ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించకపోవడంతోనే యూనియన్లు ఆదేశాల మేరకు డిసెంబర్ 16 తేదీ నుండి 19వ తేదీ వరకు ప్రెస్ డౌన్ డిసెంబర్ 20 నుంచి నిరవధిక సమ్మె చేపడతామని. తెలిపారు .ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెను ఉద్రేకత ఇస్తామని ప్రధాన కార్యదర్శి పాటు రవి తెలిపారు. అంతేకాకుండా 2024 సంవత్సరం ఎన్నికల్లో యూనియన్ నాయకులు సమయైన సమయములో సరైన నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ రాధా సి ఆర్ ఎం టి శ్రీరాములు ప్రవీణ్ మధు ఐ ఈ ఆర్ టి ఎస్ వెంకటరమణ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ పల్లె గ్రామంలో అంత్యక్రియలు పూర్తి చేసిన...
# మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు

**యాడికి డిసెంబర్ 15 సీమకిరణం :** మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు గురువారం అంత్యక్రియల కార్యక్రమం నిర్వహించారని ఫౌండేషన్ ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ తెలియజేశారు. వివరాల మేరకు నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం పి ఆర్ పల్లె గ్రామంలో నివసిస్తున్న ఈరనాల నారాయణమ్మ అనారోగ్యంతో బుధవారం సాయంత్రం చనిపోవడం జరిగింది. ఆమెకి ఒక కొడుకు మాత్రమే ఉండడం బంధువులు ఎవరు మోయడానికి రాకపోవడం చేత యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ని సంప్రదించడం జరిగింది. ఫౌండేషన్ సభ్యులు సాయివరపు నాగరాజు మెటికల చెన్నయ్య,పల్లా ఆంజనేయులు,సాకరే శంకరప్ప, గాంధీజీ స్కూల్ రామ మోహన్,కావలి సుధాకర్ (వెంకటాం పల్లి) యాడికి నుంచి పి.ఆర్. పల్లె గ్రామానికి వెళ్లి ఆమె అంత్యక్రియల కార్యక్రమం పూర్తి చేశారు.ఈ కార్యక్రమం మొదలుపెట్టేటప్పుడు గాంధీజీ స్కూల్ రామమోహన్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు పోగొట్టడానికే మేము ఈ కార్యక్రమాలు చేస్తున్నామని,మా సంస్థ రక్తదాన కార్యక్రమాలు మరియు ఎవరూ లేని వారికి అనాథ



శవాలకు అంతిమ యాత్ర కార్యక్రమాలు చేస్తున్నామని ఎవరైనా సహాయం కావలసినప్పుడు మా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ని సంప్రదించవచ్చని తెలియజేశారు.ఆయన చెప్పిన మాటలు విన్న తర్వాత వరసకు బంధువు అయినా పల్లా జయచంద్ర అనే ఆయన కూడా ఆమె పాడే మోయడం జరిగింది. అయినవాళ్లు వెంట రాకపోయినా సొంత బంధువుల వలె కార్యక్రమం పూర్తి చేసినందుకు ఈరణాల నారాయణమ్మ కొడుకు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. మీరు చేసే సేవలు చూసి పి ఆర్ పల్లి గ్రామం నుంచి ఎద్దుల పుల్లయ్య కూడా మీ మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ లో నెంబర్ గ జాయిన్ అయితా అని అడిగాడు బండారు బాలకృష్ణ మాట్లాడుతూ మీకు ఎవరికైనా రక్తం అవసరమైనప్పుడు ఈ నెంబర్లకు 8686808333,9912099782, 8686808502 కాల్ చేయగలరు.

సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
RNI APTEL / 2018/76380
జాతీయ తెలుగు దినపత్రిక
శనివారం 16 డిసెంబర్, 2023

### పేట తహసిల్దార్ కార్యాలయంలో

## పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడకలు

**నెల్లూరు, ఆత్మకూరు, ఏఎస్ పేట, డిసెంబర్ 15, (సీమకిరణం న్యూస్) :** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పి.లక్ష్మీ నరసింహ పొట్టి శ్రీరాములు



చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం నిరాహార దీక్ష చేసి అమరులైన పొట్టి శ్రీరాములు త్యాగాలను సేవలను వివరించారు. ప్రస్తుత యువత అలాంటి మహానీయుల అడుగుజాడల్లో నడిచి సమాజ సేవకులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సతీష్ కుమార్, ఆర్ఐ రవితేజ, సీనియర్ సహాయకులు పెంచలయ్య, వీఆర్వోలు విఆర్ఏ లు ఇతర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా ఫక్రుద్దీన్ బాబా జండా ఉత్సవం

**నెల్లూరు, ఆత్మకూరు , ఏ ఎస్ పేట, డిసెంబర్ 15, (సీమకిరణం న్యూస్) :** ఏఎస్ పేటలో వెలసి ఉన్న పురాతన దర్గా హజరత్ సయ్యద్ ఫక్రుద్దీన్ షావలి ఉరఫ్ ఫక్రుద్దీన్ బాబా జెండా ఉత్సవాన్ని గురువారం రాత్రికి నెలవంకను చూసి వైభవంగా నిర్వహించారు. ముందుగా జెండాను దర్గా సజాద ఆరిఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో పెద్ద దర్గా లోని మదీనా మస్జిద్ నుండి జెండాను భక్తి కీర్తనలతో బాణాసంచా కాలుస్తూ పెద్ద ఎత్తున భక్తుల నడుమ ఊరేగింపుగా ఫక్రుద్దీన్ బాబా దర్గా వద్దకు చేర్చి అక్కడ జెండాను



ప్రతిష్టింపజేసి సలాములు పాడారు. అనంతరం ప్రత్యేక దువా చేసి భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టారు. నెలవంక చూసిన 18వ రోజు ఫక్రుద్దీన్ బాబా గంధ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించిన్నట్లు ఆరిఫ్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిల్ హుస్సేన్, అఖిల్ హుస్సేన్, మహబూబ్ బాషా, జావిద్ హుస్సేన్, గాయకులు గులాం సంధాని భాష, సుబహాని భాష, నదీమ్ భక్తులు పాల్గొన్నారు.

## ఇద్దరు మావోయిస్టు కొరియర్లు అరెస్ట్

**చర్ల డిసెంబర్ 15 సీమకిరణం:** ఇద్దరు మావోయిస్టు కొరియర్ లను చర్ల పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు చర్ల సిఐ బి రాజగోపాల్ విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చర్ల మండల పరిదిలోని ఆర్ కొత్తగూడెం పంచాయితీ పరిదిలోని దానవాయిపేట గ్రామ శివారులో బురుగుపాడు గ్రామానికి వెళ్లే రహ దారిలో చర్ల పోలీసులు, స్పెషల్ కోత్తగూడెం సిబ్బంది సంయుక్తంగా వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అటుగా వస్తున్న నిషేధితమావోయిస్టు పార్టీ చెందిన కొరియర్ మరియూమిలీషియ మెంబర్ లు పోలీసులను చూసి పారిపోతుండగా వారికి పోలీసులు వారిని వెంబడించి చాకచక్యంగా పట్టుకొని వారిని అరెస్టు చేసినట్లు సిఐ రాజపాల్ తెలిపారు. అరెస్టు అయిన నిషేధిత మావోయిస్టు పార్టీ కొరియర్ మరియూ మిలీషియ మెంబర్ సభ్యులవివరాలు ఇలా ఉన్నాయి. నిందితుల వివరాలుచర్ల మండలం బూరుగుపాడు గ్రామానికి చెందిన సోడి దీపక్, చత్తీస్గడ్ రాష్ట్రం పామిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని తుంగల్ తూర గ్రామానికి చెందిన కుంజం ఇడుమ లు. వీరివద్ద నుండి సి.పి. ఐ. మావోయిస్ట్ పార్టీ కిసంబందించిన 25 కరపత్రాలు,10 మీటర్ల ఆలివ్ గ్రీన్ క్లాత్ 4 జతల చెప్పులు,మెడిసిన్ లను స్వాదీన పర్చుకున్నారు. నిషేధితమావోయిస్టు పార్టీ మీటింగ్ లకు వెళ్లిన, ఎవరైనా వారికి సహక రించిన, ఏటువంటి చట్ట వ్యతరేక చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని, బి. రాజగోపాల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తేలియచేశారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ లు టి.వి.ఆర్ సూరి, నర్సిరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### జగనన్న భూ హక్కు భూ రక్ష కార్యక్రమాన్ని పొడిగించాలి

**- గజ్జహల్లి రైతుల డిమాండ్**

**హొళగుంద డిసెంబర్ 15సీమకిరణం:** మండలంలోని గజ్జహల్లి గ్రామంలో జగనన్న భూహక్కు భూ రక్ష కార్యక్రమాన్ని పొడగించాలని గ్రామ రైతులు శుక్రవారం డిమాండ్ చేశారు.వరి కోతల పనులు ప్రారంభం కావడంతో రైతులు బిజీగా ఉన్నారనీ, అలాగే బెంగళూరు,గుంటూరు, హైదరాబాద్,బొంబాయి, తదితర పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లిన రైతులు అందుబాటులో లేకపోవడంతో రీసర్వే పనులను రైతులు చేయించుకోలేకపోతున్నారని ఆరోపించారు.అయితే అధికారులు మాత్రం రీ సర్వే పనులకు గడువు ముగిసిందని చెప్పడంతో తమకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని ప్రజలు,రైతులు ఆరోపించారు. అందువల్ల జిల్లా కలెక్టర్ సబ్ కలెక్టర్ జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని రి సర్వే పనుల కార్యక్రమాన్ని మరి కొంత కాలం పొడిగించాలని గ్రామ రైతన్నలు విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన గడువు లోపల రీ సర్వే పనులుచేస్తే రైతులకు కష్టాలు మొదలవుతాయని అందువల్ల రైతుల విన్నపాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి తగిన పరిష్కారాన్ని అందజేయాలని వారు అధికారులను కోరారు.

### వాగు సెంటర్లో ఎస్ బి ఐ లో బ్యాంకింగ్ వ్యవస్థ అవగాహన సదస్సు

**50 మంది విద్యార్థిని విద్యార్థులకు "జీరో" బ్యాలెన్స్ దరఖాస్తులు అందజేత**

**ఎస్ బి ఐ సేవలు అందరూ వినియోగించుకోండి**

**వాగు సెంటర్ ఎస్ బి ఐ బ్రాంచి మేనేజర్ కలపాల ప్రేమ్ చంద్ పిలుపు**

**విజయవాడ డిసెంబర్ 15 సీమకిరణం** జాతీయ బ్యాంకింగ్ రంగంలో ఎస్ బి ఐ ప్రత్యేక స్థానం లో ఉందని వయోతారతమ్యం లేకుండా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బి ఐ) సేవలు అందరూ వినియోగించుకోవాలని వాగు సెంటర్లో ఎస్ బి ఐ బ్రాంచి మేనేజర్ కలపాల ప్రేమ్ చంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం సాయం త్రం బ్యాంకులో సెయింట్ థామస్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు విద్యార్థిని విద్యార్థులకు బ్యాంకింగ్ వ్యవస్థ పనితీరుపై



అవగాహన సదస్సు నిర్వహించారు. మారుతున్న కాలానుగుణంగా బ్యాంకులు వినియోగదారుల శ్రేయస్సు కోసం,వారికి అందుబాటులో ఉండేలా సరళమైన మార్పులు చేర్పులు చేశామన్నారు. ముఖ్యంగా నేటి విద్యార్థులకు బ్యాంకులో ఖాతాలుండడం తప్పనిసరి అయిందన్నారు.ప్రభుత్వం, ప్రైవేటు సంస్థల నుండి అందే స్టైపెండ్ నేరుగా విద్యార్థుల ఖాతాలో జమ ఐయ్యేలా బ్యాంకులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నాయని అందుకే అందరూ బ్యాంకుల్లో ఖాతాలు ఉండేలా చూడాలని ప్రేమ్ చంద్ తెలిపారు. “"కరెంట్ ఎకౌంటు," “"జీరో""బ్యాలెన్స్ ఎకౌంటు తేడాలు వివరించారు. అలాగే చెక్కు బుక్ అంటే ఏమిటో... దానివల్ల ఉపయోగాలు ఏమిటో వివరించారు. 50 మంది విద్యార్థిని విద్యార్థులకు “0” బ్యాలెన్స్ బ్యాంకు ఖాతాలు ఓపెనింగ్ దరఖాస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఎమ్ కలపాల ప్రేమ్ చంద్ తో పాటుగా సర్వీస్ మేనేజర్ శేషం శ్రీనివాస్, క్యాష్ ఇంచార్జి టి మెహర్ కుమార్, సీనియర్ అసోషయేట్ తలారి పవన్, బ్యాంకు సిబ్బంది, సెయింట్ థామస్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు అధినేత లయన్ డాక్టరు రాజు దేవిడ్ బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

# హెల్త్ ఇన్సూరెన్స్ బీమా పథకాలను జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలి

**సమాజంలో ప్రతి ఒక్కరికి బీమా పాలసీలపై అవగాహన అవసరం ....గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ**

**జర్నలిస్టులకు యాక్సిడెంట్ బీమా పాలసీలను అందజేసిన సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ**

**కర్నూలు టౌన్, డిసెంబర్ 15, (సీమకిరణం న్యూస్) :** సమాజంలో ప్రతి ఒక్కరూ బీమా పాలసీలపై అవగాహన పెంపొందించుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ కోరారు. నగరంలోని జిల్లా సంబంధాల శాఖ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన జర్నలిస్టులకు సంబంధించి ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా ఆక్సిడెంట్ భీమా పాలసీలను, క్యూ ఆర్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి జయమ్మ ,ఐపిపిబి మేనేజర్ మహమ్మద్ అజీజ్ భాష, ఫోటో వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మీసాల రామస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ విదేశాలతో పోలిస్తే మన దేశంలో బీమాలపై ప్రజల్లో అవగాహన తక్కువగా ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరూ హెల్త్ ఇన్సూరెన్స్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ డెత్ ఇన్సూరెన్స్ వంటి బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని సమాజంలో ఎంతో కీలకమైన బాధ్యతలు పోషిస్తున్న జర్నలిస్టులకు తన వంతుగా పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ప్రమాద బీమా పత్రాలను అందజేస్తున్నట్లు వివరించారు. దీనివల్ల భీమా తీసుకున్న జర్నలిస్టులు ప్రమాదానికి గురైతే లక్ష రూపాయల వరకు, దురదృష్టవశాత్తు



మరణిస్తే 10 లక్షల రూపాయల వరకు భీమా పరిహారం అందుతుందని చెప్పారు. ప్రపంచీకరణ, పట్టణీకరణ, మారిన జీవనశైలి విచ్చలవిడిగా వినియోగిస్తున్న రసానిక మందులు తో పండించిన ఆహార ఉత్పత్తులు తినడం వల్ల షుగర్ బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో పాటు ప్రమాదకరమైన క్యాన్సర్ వ్యాధులు ఇటీవల కాలంలో ఎక్కువగా వస్తున్నాయని చెప్పారు .ఇలాంటి వ్యాధులు వచ్చినప్పుడు కార్పొరేట్ హాస్పిటల్లో చికిత్స పొందాలంటే ఖర్చు లక్షల్లో ఉంటుందని ఇది అందరూ భరించే పరిస్థితిలో లేరని చెప్పారు. అలాంటి వారికి ఆరోగ్య భీమా పథకం వరంలా పనిచేస్తుందని వివరించారు, ప్రపంచ దేశాలకు దీటుగా మనదేశంలో కార్పొరేట్ హాస్పిటల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని ఇలాంటి వ్యాధికైనా చికిత్స అవకాశాలు ఉన్నాయని చెప్పారు. కానీ




ఆర్థికంగా వెనుకబడిన వారు కార్పొరేట్ హాస్పిటల్ లో ప్రమాదకర వ్యాధులకు చికిత్స పొందలేరని అలాంటివారికి బీమా పథకాలు ఎంతో తోడ్పాటును అందిస్తాయని చెప్పారు. క్యాన్సర్ లాంటి వ్యాధిని మొదటి దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేసే అవకాశం ఉందని తెలిపారు. యాక్సిడెంట్ బీమా లాంటి పథకాలు దురదృష్టవశాత్తు ఎవరైనా ఆక్సిడెంట్ లో మృతి చెందితే వారి కుటుంబాలకి కొండంత అండగా భీమా పరిహారం ఉపయోగపడుతుందని వివరించారు. అందుకే ప్రతి ఒక్కరూ భీమా పథకాలను తీసుకొని ధీమాగా జీవించాలని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ కోరారు.

### పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి

## నివాళులర్పించిన జాయింట్ కలెక్టర్

**యువత శ్రీ పొట్టి శ్రీరాములు గారి అడుగుజాడల్లో**

**నడిచి రాష్ట్రానికి దేశానికి తమ వంతు సేవ చేయాలి**

**జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య**

**కర్నూలు కలెక్టరేట్, డిసెంబర్ 15, (సీమకిరణం న్యూస్) :** యువత శ్రీ పొట్టి శ్రీరాములు గారి అడుగుజాడల్లో నడిచి రాష్ట్రానికి దేశానికి తమ వంతు సేవ చేయాలని జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య పేర్కొన్నారు. శుక్రవారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో శ్రీ పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మన తెలుగు ప్రజల ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ప్రాణాలర్పించిన శ్రీ పొట్టి శ్రీరాములు ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి అన్నారు, నేటి యువత శ్రీ పొట్టి శ్రీరాములు గారి అడుగుజాడల్లో నడిచి





రాష్ట్రానికి దేశానికి తమ వంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను సైతం అర్పించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. డిఆర్ఓ కె మధుసూదన్ రావు మాట్లాడుతూ.పొట్టి శ్రీరాములు గారు 1901 మార్చి 16 న మద్రాసు నందు గురవయ్య మరియు మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించారన్నారు.. ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని. పొట్టి శ్రీరాములు గాంధీజీ స్ఫూర్తితో సబర్మతి ఆశ్రమంలో చేరి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించిన దేశ భక్తుడన్నారు..మహాత్మా గాంధీజీ అతని గురించి “నాకు శ్రీరాములు వంటి పదకొండు మంది అనుచరులు మాత్రమే ఉంటే నేను ఒక సంవత్సరంలో స్వాతంత్ర్యం పొందుతాను.” అని వ్యాఖ్యానించినట్లు కూడా చెప్తూ ఉంటారని పేర్కొన్నారు.ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు మద్రాసులో 1952 అక్టోబర్ 19న నిరాహారదీక్ష ప్రారంభించారని, ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనలో 1952 డిసెంబర్ 15న అసువులు బాసారని తెలిపారు. ఆంధ్రుల కోసం ఆయన చేసిన త్యాగానికి గాను ఆయనకు “అమరజీవి” బిరుదు ఇచ్చారని డిఆర్ఓ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి వెంకట లక్ష్మమ్మ కలెక్టరేట్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భిక్షాటనతో వినూత్నంగా నిరసనలు తెలిపిన అంగన్వాడీలు

**రాయదుర్గం డిసెంబర్ 15 సీమకిరణం :** మండలంలోని అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాలుగవ రోజుకు చేరుకుంది. వినాయక సర్కిల్ నుండి భిక్షాటన చేపడుతూ బస్టాండ్ వద్ద మానవహారంగా ఏర్పడి నిరసనలు వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు.

## జేగురుపాడు గ్రామంలో వివాహ వేడుకల్లోలో పాల్గొన్న చందన

**రాజమహేంద్రవరం రూరల్/జేగురుపాడు డిసెంబర్ 15 సీమకిరణం:** గౌడ సంఘం ప్రెసిడెంట్ మారిశెట్టి నాగన్న, శ్రీమతి నాగలక్ష్మి దంపతుల కుమార్తె సుభాషిని వివాహ కార్యక్రమానికి రాష్ట్ర పచ్చదనం మరియు సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ మరియు రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వరావు కడియం మండలం అధ్యక్షులు మరియు జేగురుపాడు నాయకులు కార్యకర్తలతో సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువుని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నాగిరెడ్డి శివాజీ, జేగురుపాడు ఫిషర్ మెన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శాఖ కిరణ్ కుమార్, కంకోల వెంకటరాజు, చింతలపూడి సత్తిబాబు, పుట్ట బుజ్జి తదితర వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతి తీరని లోటు : ఎస్టీయు

**మాట్లాడుతున్న ఎస్టియు జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ నాయక్**

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 15 సీమకిరణం :** ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు, టీచర్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి ఆకస్మిక మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని ఎస్టియు జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ నాయక్, ఎస్టియు ప్యాపిలి మండల నాయకులు చంద్రమౌళి, చిన్న పరెడ్డి, హాజీ మస్తాన్ వలి ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం స్థానిక ఎస్టియు ప్యాపి లి మండల ప్రాంతీయ కార్యాలయంలో ఎస్టియు నాయకులు సమావేశమై సేక్ సాబ్జి మృతి పట్ల సంతాపం ప్రకటించారు. అంగన్వాడీ కార్యకర్తల ఆందోళనలో పాల్గొని తిరిగి వెళుతుండ గా ప్రమాదంలో పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు సమీపంలో రోడ్డు ప్రమాదంలో షేక్ సాబ్జి మృతిచెందడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు వెంకట్ నాయక్, చిన్నపరెడ్డి, మనోహర్, శేష నాయక్, చంద్రబాబు, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాపుల ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి

**కావలి డిసెంబర్ 15 సీమకిరణం :** డిసెంబర్ 17వ తేదీ ఆదివారం కావలి పట్టణం పెంకుల ఫ్యాక్టరీ సమీపంలోని ఏటూరి కల్యాణ మండపం నందు కాపుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని, నియోజక వర్గంలోని కాపు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాల ని ప్రజా వైద్యులు, కాపు నాయకులు డాక్టర్ ప్రభాకర్ నాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక కారోనేషన్ రీడింగ్ రూమ్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కాపు నేతలతో కలసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలకతీతంగా జరిగే ఈ కార్యక్రమంలో కాపుల ఐక్యత, సత్తా చాటుదామన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మధ్యాహ్నం విందు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాపుల ఐక్యతలో భాగంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గంలోని కాపు కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసినదిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ శ్రీనివాసులు, తోట వెంకట శేషయ్య, సమ్మను వెంకట సుబ్బయ్య, సాదు శ్రీధర్, పాలడుగు వెంకటేశ్వరరావు, పసుపులేటి బాబురావు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, తోకల వెంకటేశ్వర్లు, రామిశెట్టి కిషోర్, పసుపులేటి బాలు, బెల్లంకొండ వేణు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సభకు తరలి వెళ్ళిన రైతులు, సంఘం నాయకలు

**కోసిగి, డిసెంబర్ 15, (సీమకిరణం న్యూస్) :** అఖిల భారత రైతు సంఘం జాతీయ కౌన్సిల్ సమావేశాలు సందర్భంగా ఈ నెల 15న కర్నూలులో జరుగు రైతు బహిరంగ సభకు కోసిగి మండలం నుండి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కార్యకర్తలు రైతులు తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కోసిగి మండల అధ్యక్ష కార్యదర్శులు వీరేష్ పూజారి శ్రీనివాసులు సిఐటియు కోసిగి మండల కార్యదర్శి రాముడు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నాగేంద్రలు ఆటో యూనియన్ నాయకులు వెంకటేష్ లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాల అవలంబించడం వల్ల ఇవాళ రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని అన్నారు. కోసిగి మండలంలో సాగునీటి వనరుల పుష్కలంగా ఉన్న పాలకవర్గాలు ప్రభుత్వాలు నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రాంతము లో రైతులు సాగునీరుకు నోచుకోలేకపోతున్నారు. కేవలం వర్షాధార మీద ఆధారపడి పంటలు సాగు చేయడంతో కేవలం ఆరు నెలలు మాత్రమే ఈ ప్రాంతంలో



ఉంటారు మిగతా ఆరు నెలలు దూర ప్రాంతాలకు వలసల పోతున్నారు బడిలో ఉండాల్సిన పిల్లలకు కూడా బడి బయట బతకాల్సిన పరిస్థితి ఈ ప్రాంతంలో ఉంది దీని మూలంగా దేశంలో అక్షరాస్యత లో వెనుకబడిన ప్రాంతం ఏదైనా ఉందంటే ఆది కోసిగి మండలం మాత్రమే ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి మండలంలో రైతులకు పులికను మా ప్రాజెక్టు ద్వారా సాగునీరు సౌకర్యం కల్పించాలని ఆర్డీఎస్ ప్రాజెక్ట్ నిర్మాణం వెంటనే చేపట్టి ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించాలి. అదేవిధంగా వలసలు నివారణకు ఈ ప్రాంతంలో పరిశ్రమ నెలకొల్పి తద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు ప్రభుత్వం నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపోయిన అందించాలని రైతుల పంట రుణాలను మాఫీ చేయాలని వలసలు నివారించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at Rayalaseema Printers , D.NO.70/108-18-32, Old Kallur, Kurnool. Andhra Pradesh. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830.website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com